# నాసిక్ టీసీఎస్ వ్యవహారం వెనుక ఒవైసీ ఉన్నారు



- టీసీఎస్ కేసు ఒక భారీ కుట్ర అన్న రాజాసింగ్
- ఉగ్రమూలాలు ఉన్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని వ్యాఖ్య
- ఒవైసీతో దోస్తీ కొనసాగిస్తే రేవంత్ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరిక

-4 లో

పెన్ పవర్
తెలంగాణ రౌండప్




డాక్టర్ ఎస్.వెంకట మణి కరణ్.. డిప్యూటీ కమిషనర్.. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి..

# స్వీయ గణనకు నేడే చివరి తేదీ: డిప్యూటీ కమిషనర్

- జనగణనకు..! స్వీయ గణన సదవకాశం..
- ప్రతి పౌరుడూ జనగణనలో పాల్గొనాలన్న దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్..

- జనగణన డేటా సేకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం: డి.సి..
- ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించిన ప్రభుత్వం..
- కుటుంబ వివరాలను అధికారిక వెబ్‌సైట్ https://se.census.gov.in లో నమోదు.
- ప్రతి పౌరుడు జనగణనలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి..

**దుండిగల్, పెన్ పవర్, మే 9:** జనగణన ప్రక్రియను మరింత సులభతరం చేసి, ఖచ్చితమైన సమాచారాన్ని సమయానికి సేకరించేందుకు స్థానిక ప్రజల భాగస్వామ్యమే కీలకమని, దుండిగల్ సర్కిల్–59 సిఎంసి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణి కరణ్ తెలిపారు.. స్వీయ గణన విధానం ద్వారా జనగణన డేటా సేకరణ వేగవంతం అవుతుందని అన్నారు.. దీంతో పాటు పారదర్శకత కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు జనగణన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం ఎంతో అవసరమని ఆయన సూచించారు.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం ప్రజలకు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు.. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇంటి మరియు కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన అధికారిక వెబ్‌సైట్ https://se.census.gov.in ను ఉపయోగించవచ్చని వివరించారు..

## స్వీయ గణనతో.. పొరపాట్లకు తావుండదు..

స్వీయ గణన విధానం ద్వారా పౌరులు తమ కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని, దీని వల్ల సమాచారంలో పొరపాట్లు తగ్గి గణన ప్రక్రియ మరింత ఖచ్చితంగా సాగుతుందని తెలిపారు. అదేవిధంగా స్వీయ గణన సిబ్బందిపై పని భారం కూడా తగ్గుతుందని ఉప కమిషనర్ పేర్కొన్నారు.. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జనాభా గణాంకాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.. అందువల్ల ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్



- 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు
- సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం
- మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు అమల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభను ప్రశాంతంగా నిర్వహించడానికి దాదాపు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. బహిరంగ సభ దృష్ట్యా మధ్యాహ్నం గం.1 నుంచి రాత్రి గం.9 వరకు మైదాన

-4 లో



# మురికి కూపంగా తయారైన..! మంచినీటి చెరువు..!

బాచుపల్లి బైరోని చెరువులోకి డ్రైనేజీ నీరు ప్రవాహం..!

సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ఆకుల సతీష్..

- ఇప్పటికే నాలుగు--ఐదు సార్లు పగిలిన డ్రైనేజ్ మాన్‌హోల్స్..
- చెరువులోకి భారీగా చేరుతున్న మురుగు నీరు..
- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు..
- భూగర్భ జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక..
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

-4 లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ

- తెలంగాణ ప్రయోజనాల కోసం నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి
- ఓబీసీ ఉపకోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరిగి ప్రవేశపెట్టాలన్న కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు (మే 10) తెలంగాణలో పర్యటించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, దేశంలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన నాలుగు కీలక అంశాలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజలకు, భారతదేశంలో విస్తృత సామాజిక న్యాయ సాధనకు అత్యంత కీలకమైన నాలుగు విషయాలను ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

-4 లో








బాచుపల్లి బైరోని చెరువులోకి మురుగునీటి ప్రవాహాన్ని చూపిస్తున్న ఆకుల సతీష్.

- ఇప్పటికే నాలుగు--ఐదు సార్లు పగిలిన డ్రైనేజ్ మాన్‌హోల్స్..
- చెరువులోకి భారీగా చేరుతున్న మురుగు నీరు..
- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు..
- భూగర్భ జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక..
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

# మురికి కూపంగా తయారైన..! మంచినీటి చెరువు..!

- బాచుపల్లి బైరోని చెరువులోకి డ్రైనేజీ నీరు ప్రవాహం..!
- సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ఆకుల సతీష్..

**దుండిగల్, పెన్ పవర్, మే 9:** హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే వందలాది చెరువులు ఆక్రమణలతో కనుమరుగైనవి అనేకం.. ఉన్న కొద్దిపాటి చెరువులు, కుంటల్లోనూ డ్రైనేజీ మురుగు నీటిని కలిసి, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు..! సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్-58 పరిధి బాచుపల్లిలోని, లేక్‌ఐడి నెం.2821 పెద్ద చెరువు (బైరోని) ఇప్పుడు మురుగునీటి కుంటగా మారుతున్నదని తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నాయి. వరుసగా డ్రైనేజ్ మాన్‌హోల్స్ పగిలిపోవడంతో భారీగా మురుగునీరు చెరువులోకి చేరుతుందని, ఈ దుస్థితికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ మండిపడ్డారు.. ప్రజారోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలపై ముప్పు నెలకొన్నప్పటికీ శాశ్వత చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి పరిధి బాచుపల్లి విలేజ్‌లో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లేక్‌ఐడి నెం. 2821 పెద్ద చెరువులోకి మురుగు నీరు కలుస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. 2024 సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు దాదాపు నాలుగైదు న సార్లు డ్రైనేజ్ లైన్ మాన్‌హోల్స్ పగిలి భారీగా మురికినీరు చెరువులోకి చేరినట్లు ఆయన ఆరోపించారు..సంబంధిత అధికారులు ప్రతి సారి తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం వల్ల సమస్య మళ్లీ మళ్లీ పునరావృతమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు మంచినీటి చెరువుగా ఉన్న ఈ చెరువు ప్రస్తుతం మురుగు నీటి చెరువుగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. భూగర్భ జలాలు కలుషితమై, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆకుల సతీష్ హెచ్చరించారు.. ఈ ఘటనలకు నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు.. పలు మార్లు సమస్య పునరావృతం అయినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపక పోవడం, తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు..డ్రైనేజ్ మాన్‌హోల్స్, పైపులైన్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, మురుగునీరు చెరువులోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నాసిక్ టీసీఎస్ వ్యవహారం వెనుక ఒవైసీ ఉన్నారు: రాజాసింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ కేసులో నిదాఖాన్ అరెస్ట్ తర్వాత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును కేవలం ఒక వ్యక్తిగత నేరంగా కాకుండా, ఒక భారీ కుట్రగా ఆయన అభివర్ణించారు. నాసిక్ టీసీఎస్ కుట్ర వెనుక ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని రాజాసింగ్ సంచలన ఆరోపణ చేశారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి ఉగ్రవాద మూలాలున్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని ఆయన అన్నారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

ఒవైసీ సోదరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దోస్తీని కొనసాగిస్తే, ఆయన రాజకీయ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరించారు. గతంలో ఒవైసీలతో సన్నిహితంగా ఉన్న నాయకులు ఎలా నష్టపోయారో గుర్తుంచుకోవాలని సూచించారు. కేవలం ఇతర పార్టీలకే కాకుండా, బీజేపీ నేతలకు కూడా ఆయన ఒక స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా బీజేపీ నేతలు ఒవైసీని రహస్యంగా కలిస్తే అది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని, అలాంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్

-3 పేజీ తరువాయి

పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. రోడ్ల మీద ఎక్కడైనా వాహనాలను పార్కింగ్ చేస్తే వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రధాని సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రద్దీ దృష్ట్యా వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

# తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ

-3 పేజీ తరువాయి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి జాతీయహోదా కల్పించాలని కోరారు.

2027 జనాభా లెక్కలలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఓబీసీ ఉప కోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు.

తెలంగాణలో వెనుకబడిన తరగతుల బిల్లులకు రాష్ట్రపతి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ లేఖలో కోరారు. జలభద్రత, డేటా ఆధారిత న్యాయం, లింగ సమానత్వం, రాజ్యాంగ రక్షణలు అనే నాలుగు మూలస్తంభాలను పరిష్కరించడం మన దేశ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడు తుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దాంపత్యానికి దారిచూపుతున్నారు

## సీడీఈడబ్ల్యూల్లో కౌన్సెలింగ్ ద్వారా దంపతుల వివాదాలకు చెక్ ఫలిస్తున్న పోలీసుల ప్రయత్నాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** పచ్చటి సంసారాల్లో నెలకొంటున్న చిచ్చు ఆర్పడంలో పోలీసుల ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలోని 'మహిళా అభివృద్ధి, సాధికారిక కేంద్రాలు' (సీడీఈడబ్ల్యూ) నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ అన్యోన్య దాంపత్యానికి బాటలు వేస్తోంది. గత 11 నెలల్లో సగటున నెలకు దాదాపు వెయ్యి ఫిర్యాదులు రాగా.. విచారణ పూర్తయిన వాటిలో 36 శాతం కేసుల్లో వివాదం సమసిపోయి దంపతులు తిరిగి కలసిపోయారు. నాలుగు శాతం కేసులు మాత్రమే విడాకుల దాకా వెళ్లాయి. ఈ నేపథ్యంలో సీడీఈడబ్ల్యూల సంఖ్య మరింతగా పెంచాలని అధికారులు భావిస్తున్నారు. పెళ్లైన ఏడాదిలోపే పలు జంటల మధ్య మనస్పర్థలు పొడచూపుతున్నాయి. వాస్తవానికి ఇందులో చాలా వరకు చిన్నచిన్న సమస్యలే. కానీ, సకాలంలో సర్దిచెప్పేవారు లేక వివాదాలు, విడాకుల వరకూ వెళ్తున్నాయి.

ఉదాహరణలు ఎన్నో..

పెళ్లి సమయంలో తమ తరఫు వారికి సరిగా మర్యాదలు చేయలేదని భార్య పదేపదే దెప్పిపొడుస్తుండటంతో మొదలైన వివాదం పోలీస్‌స్టేషన్లో కేసులు పెట్టుకునే వరకూ వెళ్లింది.

తమ తరఫు వారు ఇంటికి వస్తే కుర్చీలో నుంచి లేవలేదని ఓ భర్త.. భార్యను నిలదీయడంతో మొదలైన వివాదం విడాకులు కోరే వరకూ వెళ్లింది.

ఇద్దరం ఉద్యోగం చేస్తున్నాం కాబట్టి చెరో రోజు వంట చేయాలని భార్య చేసిన డిమాండ్‌ను భర్త పట్టించుకోకపోవడంతో అలిగి పుట్టింటికి వెళ్లిన భార్య.. భర్తపై వేధింపుల కేసు పెట్టింది.

ఇంతకంటే చిత్రవిచిత్రమైన కేసులు కూడా ఠాణాలకు వస్తున్నాయి.

వచ్చిన ప్రతి ఫిర్యాదూ కేసు వరకూ వెళ్లకుండా దాంపత్య వివాదాలకు ఆదిలోనే పరిష్కారం చూపాలన్న ఆలోచనతో సీడీఈడబ్ల్యూలకు రూపకల్పన చేశారు.

ప్రసుతం హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 30 సీడీఈడబ్ల్యూలు పనిచేస్తున్నాయి.

**మాట్లాడుకుంటే పోయేదేంలేదు!**

ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశం దంపతుల ఫిర్యాదులు సావదానంగా వినడం, సమస్యను అర్థం చేసుకోవడం. దానికి పరిష్కారం చూపడం. ఇందులో ఒక సైకాలజిస్టు, న్యాయ నిపుణులు, పోలీసు అధికారి వంటివారు సభ్యులుగా ఉంటారు. దంపతుల వాదన వింటారు. సైకాలజిస్ట్ సమస్యను విశ్లేషిస్తారు. వారి సమస్యకు కారణాలు వివరించి, పరిష్కారం చూపుతారు. వీలైనంత వరకూ ఇరువరి మధ్య నెలకొన్న మనస్పర్థలు తొలగించి కలిసి బతికేలా ఒప్పిస్తారు. వీలుపడకపోతే న్యాయనిపుణులు, పోలీసులు తదనంతర పరిణామాలు వివరిస్తారు. 'ఒకప్పుడు ఈ పని తల్లిదండ్రులు, బంధువులు చేసేవారు. వారు సరిగా స్పందించకపోవడం వల్ల మేం చేయాల్సి వస్తోంది' అని సీడీఈడబ్ల్యూ అధికారులు చెబుతున్నారు.

**మరింత విస్తృత పరుస్తాం**

దంపతుల మధ్య నెలకొన్న మనస్పర్థలు పరిష్కరించేందుకు మేం చేస్తున్న కృషి ఫలిస్తోంది. సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో సీడీఈడబ్ల్యూ కేంద్రాలను మరింత విస్తృత పరుస్తాం. రాష్ట్రంలో మహిళలు, పిల్లల భద్రత, సంరక్షణకు మహిళా భద్రతా విభాగం నిరంతరాయంగా కృషిచేస్తోంది.


# ములుగులో విషాదం..బావిలోపడ్డ లేగదూడను కాపాడబోయి తండ్రీకొడుకుల మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో తీరని విషాదం నెలకొంది. ఒక మూగజీవాన్ని కాపాడబోయి తండ్రీకొడుకులు ఇద్దరూ మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రుసుపుత్ రాజు, ఆయన కుమారుడు పవన్ తమ లేగదూడ బావిలో పడిపోవడాన్ని గమనించారు. ఎలాగైనా ఆ మూగజీవాన్ని ప్రాణాలతో బయటకు తీసుకురావాలనే తాపత్రయంతో వారు బావిలోకి దిగారు.

అయితే ఆ బావిలో ప్రమాదకరమైన విషవాయువులు ఉండటంతో.. దిగిన కాసేపటికే వారికి ఊపిరాడలేదు. శ్వాస తీసుకోవడం కష్టమవ్వడంతో తండ్రీకొడుకులు ఇద్దరూ బావిలోనే ప్రాణాలు విడిచారు. లేగదూడను రక్షించబోయి కళ్లముందే ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో కర్లపల్లి గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.



సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒకే కుటుంబంలో తండ్రీకొడుకులు మరణించడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.




# పొలిటికల్ గేమ్... షురూ... సీబీఐ భుజంపై రేవంత్ తుపాకి



**హైదరాబాద్, మే 9, పెన్ పవర్::**తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఇంకో రెండేళ్ల తర్వాత జరగబోయే ఎలక్షన్స్ కోసం ఇప్పటినుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి పార్టీలు. సీఎం రేవంత్ రెడ్డి అయితే..బీఆర్ఎస్, బీజేపీ కంటే ఓ అడుగు ముందుకేసి..నెక్స్ట్ లెవల్ ప్లానింగ్స్ చేస్తున్నారట. రాజకీయ ప్రత్యర్థులైన బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని చెప్పేందుకు ఒక దెబ్బకు రెండు పిట్టలు అనేలా పొలిటికల్ వెపన్స్ బయటికి తీస్తున్నారట. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ అంటూ లేఖ రాసి..చర్చకు తెరలేపారు.తాము లేఖ రాసి నెలలు గడిచిపోతున్నా..ఇప్పటివరకు సీబీఐ నుంచి రెస్పాన్స్ లేదంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని బీఆర్ఎస్ తో కలుపుతూ విమర్శలు చేస్తున్నారు. లేటెస్ట్ గా తెలంగాణ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే..కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐకి అప్పగించిన రేవంత్ సర్కార్.. విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలంటూ సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయ్యింది. దీనిపై త్వరలో సీబీఐ డైరెక్టర్‌ను కలిసి విచారణ కోరేందుకు సర్కార్ సిద్ధమవుతుండటం..తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గామారింది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తోంది రేవంత్ సర్కార్. గతంలోనే జస్టిస్ ఎల్.నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ వేసింది. అయితేవిచారణ సమయంలో కమిషన్ ఛైర్మన్ నిబంధనలకు విరుద్దంగా..పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు కోర్టుకు వెళ్లడంతో..ఆయనను తప్పించి..జస్టిస్ లోకూర్ నేతృత్వంలో విచారణను పూర్తిచేసింది ప్రభుత్వం. ఇక ఇప్పుడు జస్టిస్ లోకూర్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ కోరాలని సీఎం రేవంత్ రెడ్డి డెసిషన్ తీసుకోవడం పొలిటికల్‌గా చర్చనీయాంశం అవుతోంది.రాజకీయవిశ్లేషణఇప్పటికే రాష్ట్రంలో రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న కాళేశ్వరం కేసును కూడా సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ వేదికగా నిర్ణయాన్ని ప్రకటించింది ప్రభుత్వం. అంతేకాదు..రెండు సార్లు కేంద్రానికి లేఖ కూడా రాసింది రేవంత్ సర్కార్. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరి 10 నెలలు గడుస్తోంది. అయినా... కేంద్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదంటోంది రాష్ట్ర ప్రభుత్వం. అయినప్పటికీ, విద్యుత్ కుంభకోణంపై రేవంత్ మళ్లీ సీబీఐనే ఎంచుకోవడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.సీబీఐ భుజంపై తుపాకి పెట్టి..బీఆర్ఎస్, బీజేపీని టార్గెట్ చేయాలన్నదే రేవంత్ ప్లాన్‌గా కనిపిస్తోంది. కాళేశ్వరంతో పాటు..విద్యుత్ కొనుగోళ్ల కేసులో..కేంద్రం సీబీఐ విచారణకు అంగీకరిస్తే..గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ చిక్కుల్లో పడుతుందని లెక్కలు వేసుకుంటున్నారట. ఒకవేళ సీబీఐ విచారణపై..కేంద్రం స్పందించకపోతే..బీజేపీ-బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం..సీక్రెట్ ఫ్రెండ్ షిప్ ఉందని ప్రజల్లోకి తీసుకెళ్లడమే రేవంత్ అసలు ప్లాన్ అంటున్నారు. దీంతో..ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా..విచారణ జరిగితే బీఆర్ఎస్ ఇరికిపోతుంది..విచారణ జరగకపోతే ప్రజల ముందు బీజేపీని దోషిగా నిలబెట్టొచ్చన్నది రేవంత్ రెడ్డి వ్యూహంగా చెబుతున్నారు.గత సర్కార్ హయాంలో అక్రమాలు, అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ వస్తున్న రేవంత్ ప్రభుత్వం..సాక్షాధారాలతో ప్రూవ్ చేయాలనే ప్లాన్‌తో ముందుకెళ్తోందట. దీనిలో భాగంగానే..కాళేశ్వరం కమిషన్, జస్టిస్ లోకూర్ కమిషన్ రిపోర్టులను అస్త్రాలుగా మలుచుకుని కేసీఆర్ హయాంలో అక్రమాలు జరిగాయని ఎక్స్‌పోజ్ చేసే స్కెచ్ వేస్తున్నారట. మరింత వ్యూహాత్మకంగా..బాల్‌ను కేంద్రం కోర్టులోకి నెట్టి..బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా వ్యూహాన్ని ఇంప్లిమెంట్ చేస్తున్నారట. కాళేశ్వరం, కరెంట్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ జరుగుతుందో..లేక పొలిటికల్ హాట్ టాపిక్‌గానే కొనసాగుతుందో చూడా

## దొంగలను చితకబాదిన స్థానికులు

**కామారెడ్డి: పెన్ పవర్:**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దొంగతనానికి ప్రయత్నించిన ఇద్దరు దొంగలను స్థానికులు చితకబాదారు. దొంగలను రోడ్డు మీద పడేసి కొట్టారు. జిల్లా కేంద్రంలోని ఫారెస్టు కార్యాయలం దగ్గర ఘటన జరిగింది. ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో దొంగతనానికి ఇంట్లోకి చొరబడ్డారు. వారిని గమనించి ఇంటి ఓనర్ భయంతో కేకలు వేసారు. స్పందించిన స్థానికులు ఇద్దరిని పట్టుకుని దేహశుద్ధి చేసారు. తరువాత పోలీసులకు అప్పగించారు.

## మాజీ మంత్రి గంగుల కమలాకర్ హౌస్ అరెస్ట్



**కరీంనగర్: పెన్ పవర్:**కరీంనగర్లో రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచరులు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి నేపథ్యంలో నేడు కరీంనగర్ బంద్కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ బంద్లో పాల్గొనకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా గంగుల కమలాకర్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా నిరోధించారు. అదే సమయంలో పలువురు నాయకులు, కార్పొరేటర్లను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులతో గంగుల వాగ్వాదనికి దిగడంతో పోలీసులు అయన ను అరెస్టు చేసి తరలించారు.

# ఫీజురీయింబర్స్‌మెంట్‌కు కొత్త రూల్

**హైదరాబాద్, మే 9,పెన్ పవర్:**
తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌లో పేరు సరిపోలాలి.. లేదంటే దరఖాస్తు ముందుకెళ్లదు. ఈ మేరకు ఫీజుల చెల్లింపు కొత్త విధానంలో తెలంగాణ ప్రభుత్వం సంస్కరణను తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో దాదాపు 20శాతం మంది ఆధార్‌లో మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఒకవేళ తప్పులు ఉంటే ఈ వేసవి సెలవులు ముగిసే లోపు సరి చేసుకోవాలని సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియలో కీలక సంస్కరణను తీసుకొచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజ్, స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో.. పదోతరగతి మెమోలో ఉన్న పేరు.. ఆధార్‌లోని పేరు, ఇంటిపేరు ఒకేలా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఈ రెండు సరిపోలకపోతే విద్యార్థి దరఖాస్తు ప్రాసెస్ చేయరు.. అక్కడే ఆగిపోతోంది. ఈ మేరకు విద్యార్థులు పదో తరగతి హాల్‌టికెట్ నంబర్,
డేట్ ఆఫ్ బర్త్ (పుట్టినతేదీ), ఏ సంవత్సరంలో పదోతరగతి పూర్తయ్యింది వంటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు సంబంధించి ఈ వివరాలన్నీ సరిపోలితేనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వస్తుంది.విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో కులం, ఉపకులం, ఆధార్ నంబరు, విద్యార్థి మొబైల్ నంబరు, యూనివర్సిటీ, జిల్లా, మండలం, కాలేజీ పేరు కూడా నమోదు చేయాల్సి
ఉంటుంది. ఈ వివరాల్లో పదోతరగతి మెమోలో, ఆధార్‌లో పేరు సరిపోలితేనే దరఖాస్తు ప్రాసెస్ ప్రారంభమవుతుంది. ఇలా విద్యార్థి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఓ ఐడీ వస్తుంది.. అప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ దరఖాస్తు తొలివిడత పూర్తవుతుంది. అలాగే రెన్యువల్ విద్యార్థుల ఆధార్, పదోతరగతి పేరు సరిపోలాల్సిందే అంటున్నారు అధికారులు. తొలివిడతలో దరఖాస్తు పూర్తిచేసిన విద్యార్థులు
మీసేవ కేంద్రాల్లో ఆధార్ అథెంటికేషన్ ప్రాసెస్ పూర్తిచేయాలి. అనంతరం విద్యార్థులు దరఖాస్తులో వివరాలు పూర్తిచేసి, ఆన్‌లైన్లో సమర్పించాల్సి ఉంటుంది.ప్రతి ఏటా రాష్ట్రంలో ట్యూషన్ ఫీజుల కోసం ఏటా 12లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరందరికి ప్రభుత్వం రూ. 2400 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు గతంలో ఆధార్ ధ్రువీకరణ చేస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరయ్యేది. తెలంగాణలో జాతీయ ఉపకార వేతనాల విధానం ప్రకారం ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు చెల్లిస్తున్నట్లుగా ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకువారి వ్యక్తిగత బ్యాంకు అకౌంట్‌లలో నేరుగా ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కొత్త విధానం ప్రకారం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటే దాదాపు 20 శాతం మంది ఆధార్‌లో పేరు సవరించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ వేసవి సెలవులు ముగిసేలోగా.. ఆధార్‌లో పేర్కొన్న పేరు, ఇంటిపేరులో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలనిఅధికారులు సూచిస్తున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభమయ్యే నాటికి దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాదు తప్పనిసరిగా ఆధార్ మొబైల్
అనుసంధానం చేసుకోవాలి. ఆధార్ లింక్ చేసి ఉన్న బ్యాంక్ అకౌంట్ కూడా ఉండాలి. విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో వివరాలు, ఆధార్ నంబర్ తనిఖీ తర్వాతే ఫీజులు మంజూరు చేస్తారు. మంజూరవుతాయి.

# కాంగ్రెస్ పార్టీలో పదవుల చిచ్చు

**హైదరాబాద్, మే 9పెన్ పవర్:**
అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల పంపకం అనేది ఏ పార్టీకైనా ఒక కత్తిమీద సాము లాంటిదే. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన అసలైన కార్యకర్తలకు గుర్తింపుదక్కనప్పుడు వారిలో ఆవేదన కలగడం సహజం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో కనిపిస్తున్న ఈ పరిణామాలు చూస్తుంటే, పార్టీని గెలిపించిన 'గ్రౌండ్ లెవల్' నేతలు ఇప్పుడు తమ ఉనికి కోసంపోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అర్థమవుతోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అసంతృప్తి చల్లారకముందే, ఇప్పుడు ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో కూడా అసమ్మతి సెగలు రేగడం గమనార్హం
తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకం చిచ్చు రేపుతోంది. క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించి, కొత్తగా వచ్చిన వారికి లేదా ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారని సీనియర్‌నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రాజీనామాల పర్వం కొనసాగుతుండడం పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఖమ్మంలో రేణుకా చౌదరి వర్గంఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న రేణుకా చౌదరి వర్గం ఇప్పుడు బహిరంగంగానే తమ నిరసనను వ్యక్తం చేస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో రేణుకా చౌదరి వర్గానికి చెందిన ఒక్క నేతకుకూడా పదవి దక్కకపోవడంపై ఆ వర్గం



తీవ్ర ఆగ్రహంతో ఉంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. 'పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మాకు గుర్తింపుఎక్కడ?' అని వారు నిలదీస్తున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యే వినోద్ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన సీనియర్లను కాదని, కొత్త వారికి పదవులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా కాసీపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. ఇది పార్టీక్యాడర్‌లో గందరగోళానికి దారితీస్తోంది. నిజమైన కార్యకర్తల ఆవేదన పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారు ఇప్పుడు తమను 'సెకండ్ క్లాస్' సిటిజన్స్‌లా చూస్తున్నారని భావిస్తున్నారు. పదవులన్నీకేవలం ఒకే వర్గానికి లేదా ఒకే నాయకుడి అనుచరులకే ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత పెరగడం, పాత తరం నాయకులను పక్కన పెట్టడం వల్ల పార్టీఅంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. జీవన్ రెడ్డి వంటి ఉద్దండులే పార్టీని వీడుతున్నారనే వార్తల నేపథ్యంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ అసమ్మతిని ఎలాచల్లారుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లాల్లో పేరుకుపోయిన ఈ అసంతృప్తిని త్వరగా పరిష్కరించకపోతే, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.


# హైదరాబాద్ లో నీటిగండం...

**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**
ఎండ తీవ్రత ఎలా పెరుగుతుందో.. హైదరాబాద్ లో నీటి కష్టాలు కూడా అలాగే పెరుగుతున్నాయి. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. వేసవి ఇంకా ముగియకముందే భూగర్భ జలాలు ఇంత దారుణంగా అడుగంటిపోవడం రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి ఎద్దడికి ముందస్తు హెచ్చరికగా కనిపిస్తోంది. నగరం కాంక్రీట్ అడవిలా మారుతున్న తరుణంలో, వర్షపు నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకపోవడం వల్లే ఈ
పరిస్థితి తలెత్తుతోందన్నది కాదనలేని వాస్తవం. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. కేవలం ఒక్క నెలలోనే నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడం గ్రేటర్ వాసులను భయాందోళనలకు గురిచేస్తోంది. భూగర్భ జల శాఖ తాజా గణాంకాల ప్రకారం, నగరంలోని మెజారిటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రమాదకర స్థాయికి నీటి మట్టాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో భూగర్భ జలాల పరిస్థితి ఇలా ఉంది.

హైదరాబాద్‌లోని సుమారు 80 శాతం ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే తక్కువ లోతుకు పడిపోయాయి. దీనివల్ల సాధారణ బోర్ల నుంచి నీరు రావడం కష్టతరంగా మారింది. నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఇక్కడ భూగర్భ జలాలు ఏకంగా 32 మీటర్ల (సుమారు 105 అడుగులు) లోతుకు పడిపోయాయి. అంటే ఇక్కడ నీరు దొరకాలంటే

భూమిని మరింత లోతుగా తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేగంగా మారుతున్న గణాంకాలు గతంతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గే వేగం పెరగడం నిపుణులను ఆశ్చర్యపరుస్తోంది. గత నెల రోజుల్లోనే పలు ప్రాంతాల్లో నీటి మట్టం సగటున 2 మీటర్ల మేర తగ్గడం గమనార్హం. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి, ఉన్న వనరులు కూడా త్వరగా హరించుకుపోతున్నాయి. దీనివల్ల ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. పరిష్కార మార్గాలు నీటి మట్టాలు ఇంత వేగంగా పడిపోవడానికి ప్రధాన కారణాలను అన్వేషించి పరిష్కరించుకోవాలి. నగరంలో విచ్చలవిడిగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణాలు, వందలాది బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు త్వరగా అయిపోతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడు ఆ నీటిని భూమిలోకి ఇంకించే 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' గుంతలు చాలా చోట్ల పనిచేయకపోవడం లేదా అసలు లేకపోవడం ప్రధాన సమస్య. నీటిని నిల్వ చేసే చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికావడంతోభూగర్భ జలాలు పునరుద్ధరణ కావడం లేదు. హైదరాబాద్‌లోని ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో కేప్ టౌన్ వంటి 'డే జీరో' (నీరు పూర్తిగా అయిపోయే రోజు) పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రతిఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం, నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారానే మన నగరాన్ని నీటి సంక్షోభం నుంచి కాపాడుకోగలం.

# సైన్స్ అద్భుతం: దశాబ్ధాల క్రితం తొలగించిన వృషణం పిల్లల్ని పుట్టిస్తుంది!



**హైదరాబాద్ పెన్ పవర్:** సైన్స్ రోజు రోజుకి కొత్త ఆవిష్కరణలతో ఆకర్షిస్తూనే ఉంది. తాజా సమాచారం మేరకు..క్యాన్సర్ సహా ఇతర తీవ్రమైన రక్త సంబంధిత వ్యాధులతో పోరాడుతున్న బాలురలో వైద్య శాస్త్రం సరికొత్త ఆశలను చిగురింపజేస్తోంది. సాధారణంగా క్యాన్సర్ చికిత్సలో వాడే కీమోథెరపీ.. రేడియేషన్ థెరపీలు ప్రాణాలను కాపాడినా అవి శరీరంలోని పునరుత్పత్తి వ్యవస్థ(పిల్లలు పుట్టించే వ్యవస్థ)పై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల చిన్నతనంలో ఈ చికిత్స పొందిన బాలురు పెద్దయ్యాక సంతానలేమి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తోంది. ముఖ్యంగా మూడొంతుల మంది పురుషుల వీర్యంలో శుక్రకణాలు లేని –అజూస్పెర్మియా– స్థితి ఏర్పడటం ఆందోళన కలిగించే విషయం.

ఈ సవాలుకు పరిష్కారంగా బెల్జియంకు చెందిన బ్రస్సెల్స్ యూనివర్సిటీ హాస్పిటల్ (వియుబి) వైద్యులు ఒక కొత్త ప్రయోగాన్ని విజయవంతం చేశారు. 2008లో సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న ఒక పదేళ్ల బాలుడికి కీమోథెరపీ ఇచ్చే ముందే అతడి భవిష్యత్తు సంతాన అవసరాల కోసం ఒక వృషణాన్ని తొలగించి... అందులోని కణజాలాన్ని గడ్డకట్టించి భద్రపరిచారు. దశాబ్ద కాలం తర్వాత ఆ బాలుడు పెరిగి పెద్దయ్యాక... అతనికి సహజంగా శుక్రకణాల ఉత్పత్తి లేదని గుర్తించిన వైద్యులు గతంలో దాచి ఉంచిన అదే కణజాలాన్ని తిరిగి అతడి శరీరంలోకి మార్పిడి చేశారు.

ఈ వినూత్న చికిత్సలో భాగంగా... 2025లో ఆ వ్యక్తి శరీరంలో ఎనిమిది వేర్వేరు చోట్ల చిన్ననాటి కణజాల ముక్కలను అమర్చారు. ఆశ్చర్యకరంగా... ఏడాది తిరగకముందే ఆ కణజాలం పునరుజ్జీవం పొంది ఆరోగ్యకరమైన కదలికల్ని కలిగిన శుక్రకణాలను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. చిన్నపిల్లల వృషణాల్లో ఉండే –స్పెర్మటోగోనియల్ స్టెమ్ సెల్స్– (రూజం) కు ఉండే అద్భుతమైన సామర్థ్యమే దీనికి కారణం. ఇవి సరైన వాతావరణం దొరికినప్పుడు పరిపక్వ శుక్రకణాలుగా మారగలవని ఈ ప్రయోగం నిరూపించింది.

అయితే ఈ ప్రక్రియలో ఉత్పత్తి అయిన శుక్రకణాలు నేరుగా వీర్య వాహికలతో అనుసంధానం కావు. కాబట్టి సదరు వ్యక్తి తండ్రి కావాలంటే... వైద్యులు ఆ కణజాలం నుండి శుక్రకణాలను సేకరించి... ప్రయోగశాల పద్ధతులైన ఐవీఎఫ్ (ఐవిఎఫ్) లేదా ఇక్సీ (ఐసిఎస్ఐ) ద్వారా అండంతో ఫలదీకరణం

చేయాల్సి ఉంటుంది. ఇది కొంత కష్టంతో కూడుకున్నదే అయినా కానీ.. అసలు తండ్రి అయ్యే అవకాశమే లేని స్థితి నుంచి సొంత బిడ్డను పొందే మార్గం సుగమం కావడం విశేషం. ఈ విజయం ప్రపంచవ్యాప్తంగా కీమోథెరపీ పొందుతున్న వేలాది మంది బాలురకు ఒక గొప్ప వరంగా మారనుంది. 2002 నుండి బ్రస్సెల్స్ ఆసుపత్రి ప్రారంభించిన ఈ –టిష్యూ ఫ్రీజింగ్– పద్ధతిని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక ఆసుపత్రులు అనుసరిస్తున్నాయి. ఇప్పటికే సుమారు 3,000 మందికి పైగా బాలుర కణజాలాన్ని భవిష్యత్తు కోసం భద్రపరిచారు. ఈ పరిశోధనలు మరింత ముందుకు సాగితే ప్రాణాంతక వ్యాధుల నుంచి కోలుకున్న వారు తమ జీవితంలో సంతాన సాఫల్యతను కూడా పొందే పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా మారే అవకాశం ఉంది.

# సైబర్ నేరాల్లో హైదరాబాద్ టాప్




**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:** దేశంలోని ప్రధాన నగరాలతో పోటీపడుతూ హైదరాబాద్‌లో నేరాల రేటు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, నగరంలో ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలు , చిన్నారులపై జరుగుతున్న అరాచకాలు పెరిగాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం, ఆన్‌లైన్ గేమింగ్, , వ్యసనాల కారణంగా చిన్నారులు నేరాల బాట పడుతున్నారు. ముఖ్యంగా 12–14 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలు చిన్న చిన్న దొంగతనాల నుండి హత్యలు, అరాచకాల వరకు పాల్పడుతుండటం గమనార్హం. 2023లో చట్టంతో విభేదించిన బాలల కేసులు 180 నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 316కు చేరింది. ఆర్థిక నేరాల విషయంలో ముంబై తర్వాత హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో సామాన్యులు సైబర్ మాయగాళ్ల చేతిలో చిక్కి కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. సైబర్ నేరాల్లో నగరం దేశంలోనే మూడో స్థానంలో ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలోని బహిరంగ ప్రదేశాలు, రద్దీ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులు అధికమవుతున్నాయి. 2024లో నగరంలో 149 లైంగిక వేధింపుల కేసులు, 358 అత్యాచార కేసులు నమోదయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తల వ్యాప్తిలో కూడా హైదరాబాద్ దేశంలోనే తొలి స్థానంలో నిలవడం గమనార్హం. నేరాలు భారీగా నమోదవుతున్నప్పటికీ, వాటిపై ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో మాత్రం జాప్యంజరుగుతోందని నివేదిక పేర్కొంది. 2024లో నమోదైన మొత్తం నేరాల్లో కేవలం 56.9 శాతం కేసుల్లోనే ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. పెరుగుతున్న ఈ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బీఆర్ఎస్ ఖాళీయే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్




**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 8 స్థానాలను కైవసం చేసుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకున్న కమలదళం, ఇప్పుడు మిషన్ 2028 లక్ష్యంగా పావులు కదుపుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే కాకుండా, బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసేలా బీజేపీ అగ్రనాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. పదేళ్లపాటు చక్రం తిప్పిన బీఆర్ఎస్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఓటమి తర్వాత ఆ పార్టీ నుంచి వలసలు కొనసాగుతుండగా,వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ విఫలమవుతోంది. కానీ ఇప్పుడు రూటు మార్చాలనుకుంటోంది. నియోజకవర్గస్థాయి నేతలు లేకపోవడం ఆ పార్టీకి సమస్యగా మారింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, బలమైన కేడర్‌ను ఆకర్షించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని డిసైడయింది. బీఆర్ఎస్ రాజకీయ ఉనికి ముగిసింది అనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపడం ద్వారా, ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలుగా ఉన్న ఈటల రాజేందర్ , కేంద్ర మంత్రి బండి సంజయ్ భిన్నమైన వ్యూహాలతో పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ అంతర్గత పరిణామాలు తెలిసిన ఈటల, ఆ పార్టీలోని అసంతృప్త నేతలతో టచ్‌లో ఉంటూ ఆపరేషన్ ఆకర్ష్ ను పర్యవేక్షిస్తుండగా.. బండి సంజయ్ తనదైన శైలిలో హిందూత్వ ఎజెండా, యువతను ఆకట్టుకునేలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. సంస్థాగతంగా బలంగా ఉన్న ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటూనే, బలహీనంగా ఉన్న దక్షిణ తెలంగాణలో పార్టీని విస్తరించడమే వీరిద్దరి ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు క్రమంగా ద్వైపాక్షికంగా మారుతున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా ఉన్న పోరు, ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా రూపాంతరం చెందుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బలం, రాష్ట్రంలో పెరుగుతున్న ప్రజాదరణను చూపిస్తూ.. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఏకైక శక్తి బీజేపీయేనని నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా దెబ్బతీస్తూ, ఆ పార్టీకి ఉన్న ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు .బీఆర్ఎస్ నుంచి వలసలు పెరగడం వల్ల ఆ పార్టీ కేడర్ చెల్లాచెదురవుతోంది. గతంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించిన ఓటర్లు ఇప్పుడు బీఆర్ఎస్‌ను బలహీనంగా భావించి, కమలం వైపు చేరుతారని నమ్ముతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతీరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతీరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు

మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట. మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్

అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి 2028 నాటికి తెలంగాణలో అధికారం చేపట్టడం అసాధ్యం కాదని పార్టీ గట్టి నమ్మకంతో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతున్న మాట

వాస్తవం. పార్లమెంట్ ఫలితాల జోష్‌ను అలాగే కొనసాగించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తేనే మిషన్ 2028 విజయవంతం అవుతుంది. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా దెబ్బతీసి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ ఎంతవరకు సఫలమవుతుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

## కవితకు తమిళ ఎన్నికల ఊపు


**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:** భారత్ రాజకీయాల్లో తమిళనాడు ఎప్పుడూ కొత్త ట్రెండ్ సృష్టిస్తూ వస్తోంది. తాజా ఫలితాల్లో ఇది మరోసారి రుజువు చేసింది. ఇప్పుడు ఈ మార్పు దేశ రాజకీయాలను మార్చబోతోందనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఇక్కడ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక రాష్ట్రానికే పరిమితం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తమిళ ప్రజలు పంపిన ఈ సంకేతం దేశమంతటా ప్రతిధ్వనిస్తుందని అభిప్రాయపడ్డారు. తమిళనాడులో కొత్త రాజకీయ శక్తులు, ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే సాధిస్తున్న విజయాన్ని పరోక్షంగా కవిత ప్రస్తావించారు. దీనిపై సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని పోస్టు చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే ఇది కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు, పాత రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భ్రష్టు పట్టిపోయిన ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, కొత్త తరం నాయకత్వం, విభిన్నమైన రాజకీయ ఆలోచనలు ప్రజల ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు పాత పద్ధతులతో ఎందుకు విసిగిపోయారని కవిత అన్నారు. కేవలం అధికారమే పరమావధిగా పని చేసే నాయకుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వారిపై ఉన్న అసహనం కారణంగానే ప్రజలు ప్రత్యామ్నాయ శక్తులవైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలను సరిదిద్దాలంటే కొత్త రాజకీయ శక్తులు రావాడం అనివార్యమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తనదైన ముద్ర రాజకీయ ముద్ర వేయాలని చూస్తున్న కవితకు తమిళనాడు ఎన్నికల ఫలితం ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి. అందుకే రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం వచ్చిందని ఆమె చేసిన కామెంట్స్ టీఆర్ఎస్ ఆలోచనను స్పష్టం చేస్తున్నాయి. కొత్తగా పార్టీ పెట్టిన తను కొత్త ఆలోచనలతో వస్తున్నానని ప్రజలకు మంచి చేసే తమలాంటి వారిని ప్రజలు ఆదరించాలని చెబుతున్నారు. బీఆర్ఎస్‌తో విభేదించిన కవిత గత నెలలోనే టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ పెట్టారు. ఐదు ముఖ్యమైన లక్ష్యాలతో పార్టీ పెట్టినట్టు వెల్లడించారు. వాటి కోసం తాను పోరాడతానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమిళనాడులో కూడా పార్టీ పెట్టిన రెండేళ్లలోనే ప్రజలకు చేరువైన టీవీకే మాదిరిగానే తాను కూడా ప్రజలు చేరువ అయ్యేందుకు కవితప్రయత్నిస్తున్నారు. అందుకే కొత్త తరం ఆలోచనలతో వస్తున్న తమ లాంటి వారికి ప్రజలు ఛాన్స్ ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇదే విషయాన్ని తన సోషల్ మీడియా పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.

## ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం



**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:** మూసీ నది సుందరీకరణకు ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ వివరాలను అధికారులు మంత్రులకు అందజేశారు. ఈ నేపథ్యంలో తొలిదశలో రూ. 7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆగస్ట్ నుంచి పనులు ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పరిశీలించింది. ఈ నేపథ్యంలోనే తొలిదశలో రూ. 7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ పనులకు సంబంధించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో చర్చలు ముగిసినట్లు అధికారులు మంత్రులకు తెలియజేశారు. మరోవైపు ప్రాజెక్టు తొలిదశలో నిర్మాణాలపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేరకు పనులు ప్రారంభించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువగా ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. మరోవైపు ఆగస్టు నెల నుంచి పనులను ప్రారంభించి.. 2027 డిసెంబర్ నాటికల్లా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు ప్రజా భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండాప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేసింది. మరోవైపు మొత్తం 55 కిలోమీటర్ల మేరకు మూసీ ప్రాజెక్టును చేపడుతున్నారు. 5 దశల్లో ఈ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌ల నుంచి బాపుఘాట్ వరకూ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా మూసీ నదిలోని చెత్తను తొలగిస్తారు. రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేపడతారు. రిటైనింగ్ వాల్స్, రెండు వైపులా రహదారులు, మురుగు కాలువలు, బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపడతారు. డిసెంబర్ 2027 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది

## మన్నె క్రిశాంక్ బెయిల్ పై విడుదల




**సంగారెడ్డి: పెన్ పవర్:** నరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బెయిల్ పై సంగారెడ్డి జైలునుంచి విడుదల అయ్యారు. జైలు బయట అయన మీడియాతో మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కాలని చూస్తే భయపడే ప్రసక్తే లేదు. ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగుతూనే ఉంటానని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులను, సోషల్ మీడియాలో ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటోంది. ఇప్పటికైనా గాడితప్పిన లా అండ్ ఆర్డర్ మీద ఫోకస్ చేయండి, ప్రతిపక్షాల మీద కాదని అన్నారు.

## కేంద్ర హోం మంత్రి బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు నమోదు

### లైంగిక వేధింపుల వివాదంలో బండి కుమారుడు బండి భగీరథ్

**రంగారెడ్డి:పెన్ పవర్:** కేంద్ర హోం మంత్రి బండి సంజయ్ కొడుకు భగిరథ్ పై పోక్సో కేసు నమోదు అయింది. తమ 17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. మొయినాబాద్ ప్రాంతంలోని ఫార్మ్ హౌజ్తో పాటు మరో రెండు ప్రాంతాల్లో అత్యాచారం జరిగినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. బండి సంజయ్ కొడుకు కారణంగా రెండు సార్లు తమ కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని బాలిక తల్లిదండ్రుల ఆరోపణ. సెక్షన్ 11, 12 ఆఫ్ పోక్సో యాక్ట్ (మైనర్ బాలికపై లైంగిక వేధింపులు), బీఎన్ఎస్ యాక్ట్ 74, 75 సెక్షన్ల కింద బండి భగీరథ్ పై కేసులు పెట్ బసీరాబాద్ పోలీసులు నమోదు చేసారు.

# బీజేపీ వర్సెస్ బీఆర్ ఎస్.. కరీంనగర్ బంద్!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్, మరో ప్రతిపక్షం బీజేపీకి మధ్య నెలకొన్న రాజకీయ వివాదంలో కరీంనగర్.. నలిగిపోతోంది. తాజాగా శనివారం బీఆర్ ఎస్ పార్టీ.. కరీంనగర్ బంద్‌కు పిలుపునిచ్చింది. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ ఎస్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ బంద్‌కు పిలుపునిచ్చింది.

అయితే.. ఈ విషయంలో అధికార పార్టీ కాంగ్రెస్ మౌనంగా ఉంది. తమకు ఈ వివాదంతో సంబంధం లేద ని తేల్చి చెప్పింది. మరోవైపు.. పోలీసులు.. కరీంనగర్‌లోని ప్రధాన ప్రాంతాలను తమ అదుపులోకి తీసుకు న్నారు. అధికారికంగానే 144 సెక్షన్‌ను విధించారు. రహదారులపై భారీ సంఖ్యలో పోలీసులను మోహరిం చారు. ఇక, బీఆర్ ఎస్ నాయకుడు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.(బీఆర్ ఎస్ పార్టీ ఇతర నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి.. పోలీసు స్టేషన్లకు తరలించా రు. ప్రస్తుతం కరీంనగర్‌లో పరిస్థితి ఒకరకంగా ఉద్రిక్తంగానే ఉంది. దీనిపై బీజేపీ నాయకులు స్పందిస్తూ.. కరీంనగర్‌లో రాజకీయాలు చేసేందుకు బీఆర్ ఎస్‌కు ఏం హక్కు ఉంటుందని ప్రశ్నించింది. కాలానే చిల్ల ర గొడవలను రాద్ధాంతం చేసి.. కరీంనగర్‌లో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని నాయకులు విమర్శించారు.మరోవైపై.. తమ పార్టీ నాయకుడిపైనా..క్యాంపు కార్యాలయంపైనా దాడి చేయడాన్ని బీఆర్ ఎస్ తీవ్రంగా పరిగణిస్తోంది. బీజేపీ నాయకులు క్షమాపణలు చెప్పాలని బీఆర్ ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇలా ఒకరిపై ఒకరు మాటలు తూటాలు పోల్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులు 144 సెక్షన్ విధించి.. భద్రతను కట్టుదిట్టం చేయడం గమనార్హం.

## 15వ తేదీ తర్వాత ఇంధన ధరలు పెరగనున్నాయా? ఓఎంసీ కంపెనీలు ఏమంటున్నాయంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా సామాన్యుడి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. బ్యారెల్ ముడిచమురు ధర దాదాపు రెట్టింపు అవ్వడం చూస్తుంటే, చమురు కంపెనీలు భరిస్తున్న భారం ఇక వినియోగదారుల వైపు మళ్లేలా కనిపిస్తోంది. పెట్రోల్ ధరలు పెరిగితే ఆ ప్రభావం రవాణా ఖర్చుల ద్వారా నిత్యావసర వస్తువుల ధరల వరకు విస్తరిస్తుందన్నది మనందరికీ ఆందోళన కలిగించే విషయమే. మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. గతంలో బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉన్న ధర ప్రస్తుతం 126 డాలర్లకు చేరుకుంది. ఈ అస్థిరత ఫలితంగా భారతీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (రావీజం) తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

**చమురు కంపెనీల ఆర్థిక నష్టం**

అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా దేశీయంగా ధరలు పెంచకపోవడంతో ఓఎంసీలపై భారం పడుతోంది. పెరిగిన ధరల వల్ల ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నెలకు సుమారు రూ. 30,000 కోట్ల మేర ఆర్థిక నష్టాలను మూటగట్టుకుంటున్నాయి. ప్రస్తుతం లీటరు పెట్రోల్‌పై దాదాపు రూ. 24 భారాన్ని ప్రభుత్వం మరియు చమురు కంపెనీలే భరిస్తున్నాయి. బ్యారెల్ ధర 126 డాలర్లకు చేరడంతో ఈ భారాన్ని ఇకపై కొనసాగించడం కష్టమని, పెంపు అనివార్యమని కంపెనీలు భావిస్తున్నాయి.

**ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే..**

ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే ఇంధన ధరలు కింది విధంగా పెరిగే అవకాశం ఉంది. లీటరు పెట్రోల్ ధర రూ. 4 నుంచి రూ. 5 వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ ఎల్పీజీ (LPG) సిలిండర్ ధర కూడా రూ. 40 నుండి రూ. 50 వరకు పెరిగే ఛాన్స్ ఉంది. చమురు ధరల పెరుగుదల కేవలం వాహనదారులకే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయలు, పాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. చమురు ధరల పెరుగుదల దేశంలో ద్రవ్యోల్బణాన్ని పెంచి, సామాన్యుల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. అంతర్జాతీయంగా బ్యారెల్ ధర సుమారు 70 డాలర్ల నుంచి 126 డాలర్లకు పెరగడం వల్ల చమురు కంపెనీలు రోజువారీ కార్యకలాపాల్లో తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం లీటరు పెట్రోల్‌పై సుమారు రూ. 24 భారాన్ని ప్రభుత్వంతో కలిసి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలే భరిస్తుండగా, ఈ నష్టం నెలకు రూ. 30,000 కోట్లకు చేరుకోవడం ఆందోళనకరం. ఒకవేళ ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే, పెట్రోల్ ధర లీటరుకు రూ. 4 నుండి రూ. 5 వరకు పెరిగే అవకాశం ఉంది, ఇది సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

చమురు ధరల పెరుగుదల కేవలం వాహనదారులకే కాకుండా, వంటగదిపై కూడా ప్రభావం చూపేలా ఉంది. దేశీయంగా వాడే గ్యాస్ సిలిండర్ ధర కూడా సుమారు రూ. 40 నుండి రూ. 50 వరకు పెరిగే అవకాశం ఉండటం మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందికరమైన విషయమే. మధ్యప్రాచ్య దేశాల్లో యుద్ధం ముదిరి సరఫరాలో అంతరాయం ఏర్పడితే, ముడిచమురు ధరలు మరింత పెరిగి ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.మధ్యప్రాచ్య సంక్షోభం త్వరగా ముగియకపోతే ముడిచమురు ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. చమురు కంపెనీలను నష్టాల నుంచి కాపాడుకోవడానికి ప్రభుత్వం ధరల పెంపునకు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. ఇది సామాన్యుల నెలవారీ బడ్జెట్‌పై కచ్చితంగా భారంగా మారుతుంది.

# నిజాంపేట్ లో అగ్నిప్రమాదం.. బ్యాంక్ ఆఫ్ బరోడాలో చెలరేగిన మంటలు





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని నిజాంపేట్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ( మే 9 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. నిజాంపేట్ లోని హై టెన్షన్ లైన్ రోడ్ లో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బ్యాంక్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దట్టమైన పొగ కమ్ముకుంది.

రెండో శనివారం కావడంతో బ్యాంకు సెలవు కాబట్టి పెను ప్రమాదమే తప్పిందని చెప్పాలి. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు స్థానికులు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ప్రాణనష్టమేమి జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# గోల్డ్ డీప్ గ్యాంగ్ పనే...

**కరీంనగర్, మే 9, పెన్ పవర్:**

కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపులో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఈ కేసు పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. చోరీ జరిగి ఐదు రోజులైనా దొంగలను పట్టుకోలేదు. కానీ కీలక ఆధారాలను మాత్రం సేకరించారు. ఈ చోరీ తర్వాత పోలీసులు, అధికార పార్టీ నేతలు, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇది పోలీసులపై మరింత ఒత్తిడి పెంచుతోంది. ఈ భారీ దోపిడీ ఒక్కసారిగా తెలంగాణ పోలీసుల అవగాహనను మార్చేసింది. కోట్ల విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లడంతో ఈ సంఘటన వెనుక బిహార్ మూలాలు కలిగిన ఆరుగురు సభ్యుల అంతర్రాష్ట్ర 'గోల్డ్ థీఫ్' గ్యాంగ్ ఉందని పోలీసులు నిర్ధారించారు.ఈ ముఠా ఉత్తరప్రదేశ్‌లో అనేక కిడ్నాపింగ్ కేసుల్లో చిక్కుకుంది. వారు ధనవంతులను లక్ష్యంగా చేసుకుని డబ్బు వసూళ్లు చేసి, బంగారు దోపిడీల వైపు మళ్లారు. బిహార్ నుంచి తెలంగాణకు వలస వచ్చిన వీరు ధర్మపురి, పెద్దపల్లి ప్రాంతాల్లో లాడ్జీలు బుక్ చేసుకుని వారం రోజులు రెక్కీ నిర్వహించారు. గ్యాంగ్ లీడర్ గతంలో జైలు శిక్ష అనుభవించాడని సమాచారం. వారి నెట్‌వర్క్ దక్షిణ భారతదేశంలో విస్తరిస్తోంది.దోపిడీ తర్వాత స్థానిక సినిమా ఫక్కీల్లో తమ ఆధారాలు వదిలి వెళ్లారు. ఇది పోలీసుల దృష్టిని స్థానికుల వైపు తిప్పడానికి వ్యూహాత్మక చర్య. ఫోరెన్సిక్ టీమ్ ఈ ఆధారాల నుంచి డీఎన్ఏ, మొబైల్ ట్రాకింగ్ ద్వారా గ్యాంగ్‌ను గుర్తించింది. ఈ టెక్నిక్ వారి సంక్లిష్ట 'రెడ్ హెర్రింగ్' వ్యూహం భాగం.కరీంనగర్ పోలీసులు, బిహార్, ఉత్తరప్రదేశ్ పోలీసులతో కోఆర్డినేట్ అవుతున్నారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు. డ్రోన్‌లు, ఏఐ టూల్స్‌తో గాలింపు ముమ్మరం చేశారు. ఇప్పటికే రెండు వాహనాలు సీజ్ చేశారు. పోలీసు అధికారి ప్రకారం, 48 గంటల్లోపు అరెస్టులు జరుగుతాయి.గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి గ్యాంగ్ దోపిడీ చేసింది. దక్షిణ భారతదేశంలో బిహార్ ముఠాలు 30 శాతం పెరిగాయి. ఆర్థిక పురోగతితో జ్యువెలరీ లక్ష్యాలు ఎక్కువవుతున్నాయి.


# సముద్రంలో అంతు చక్కని వైరస్

**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**

సముద్రంలో ఎన్నో రకాల జంతువులు ఉంటాయి. వాటితో పాటు కంటికి కనిపించని జంతువులు కూడా ఉంటాయి. ఈ భూభాగంలో ఉన్న సముద్రాలలో శాస్త్రవేత్తలు నిత్యం పరిశోధనలు చేస్తూనే ఉంటారు. సముద్రంలో అంతుచిక్కని జంతువులతోపాటు.. అంతకుమించిన రహస్యాలు ఉంటాయి. మనిషి జీవితానికి సంబంధించి ఎన్నో రకాలైన వస్తువులు సముద్రం ద్వారా లభిస్తున్నాయి. మనం నిత్యం వాడే ఇంటర్నెట్ కూడా సముద్రం అంతర్భాగంలో ఏర్పాటు చేసిన కేబుల్స్ ద్వారా వస్తూ ఉంటుంది.కెరటాలు, అలలు.. విస్తారమైన మత్స్య సంపదకు నిలయమైన సముద్రాలలో ఇప్పుడు వైరస్ కలకలం నెలకొంది. ఈ వైరస్ కు అట్లాంటిక్ సముద్రం కేంద్రంగా మారింది. ఈ సముద్రంలో ప్రయాణం సాగిస్తున్న ఒక క్రుజ్ నౌక లో వైరస్ కలకలం సృష్టిస్తోంది. అందులో ఇద్దరు భారతీయులు కూడా ఉండడం ఆందోళన కలిగిస్తుంది.అట్లాంటి సముద్రంలోని కానరీ ఐలాండ్స్ కు ప్రయాణిస్తున్న నౌకలో అంట అనే వైరస్ కలకలం రేపుతోంది. 149 మంది ప్రయాణికులు ఈ ఓడలో ప్రయాణిస్తున్నారు. వైరస్ వల్ల ఇప్పటికే ముగ్గురు చనిపోయారు. మరో 8 మందికి వైరస్ సోకినట్టు సమాచారం. ఈ ఓడలో ఇద్దరు భారతీయులు కూడా ప్రయాణిస్తున్నారు. వారికి సంబంధించిన సమాచారం ఇంతవరకు లేదు. ఈ ఓడలో దాదాపు 23 దేశాలకు సంబంధించిన ప్రయాణికులు ఉన్నారు.

ఎలుకల ద్వారా ఈ వైరస్ సోకుతూ ఉంటుంది. తీవ్రమైన వ్యాధులకు గురైన ఎలుకలలో ఈ వైరస్ ఉంటుంది. ఇది అంటువ్యాధి లాగా వ్యాపిస్తుంటుంది. ఆ ఓడలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కూడా ఈ వైరస్ దొరికింది. అలసట.. తీవ్రమైన జ్వరం.. విపరీతమైన కండరాల నొప్పి.. భరించలేని దగ్గు.. ఊపిరి తిత్తులలో నీరు చేరడం వంటివి ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి సోకితే బతకడం కష్టమని వైద్యులు అంటున్నారు. అయితే ఈ కేసులు మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రపంచ వైద్య ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది.

# నిప్పులు చెరుగుతున్న సూరీడు



**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**

తెలంగాణలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. ఇన్నాళ్లూ ఒక మోస్తరుగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడగ విప్పాయి. ఎండల తీవ్రత భారీగా పెరగనుందని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేస్తూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుంది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భానుడి భగభగలు మొదలయ్యాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మే నెల ద్వితీయార్థంలో ఉండాల్సిన వేడి ఇప్పుడే కనిపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.

ఈ నెల 12వ తేదీ నాటికి ఎండలు పతాక స్థాయికి చేరుతాయని అంచనా. ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాలు మినహా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ ఇచ్చింది. దీని అర్థం కేవలం ఎండ మాత్రమే కాదు, తీవ్రమైన వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరిక. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావడం ప్రాణసంకటంగా మారే అవకాశం ఉంది.

**వైద్యుల సూచనలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు:

నీరు ఎక్కువగా తాగాలి: దాహం వేయకపోయినా తరచూ నీళ్లు తాగుతూ ఉండాలి.

ద్రవ పదార్థాలు ముఖ్యంగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చు.

వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరం. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ తప్పనిసరిగా వాడాలి.

ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు ఎండ వేడికి త్వరగా ప్రభావితం అవుతారు కాబట్టి, వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

రాబోయే మూడు నాలుగు రోజుల పాటు వాతావరణం ఇలాగే నిప్పుల కొలిమిలా మారనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి కూడా మొదలవ్వడంతో, ఎండల తీవ్రత సామాన్య ప్రజల జీవనగతిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారుల సూచనలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండటమే ప్రస్తుతానికి అత్యుత్తమ మార్గం.

# ఆదాయంలో విశాఖ రికార్డ్...




**విశాఖపట్టణం, మే 9, పెన్ పవర్:** రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. రూ. 1,61,009 కోట్ల జీడీపీతో విశాఖ సత్తా చాటింది. గురువారం నుంచి జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు ప్రభుత్వం నివేదిక విడుదల చేసింది. ఇందులో పలు ఆసక్తికర అంశాలు ఉన్నాయి. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, జిల్లా స్థాయి పురోగతి, డేటా ఆధారిత పరిపాలన, స్వర్ణ ఆంధ్ర – 2047 దార్శనికత అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. స్వర్ణ ఆంధ్ర – 2047 విజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించింది. 2047 నాటికి రాష్ట్ర జీఎస్డీపీని రూ. 308 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా "పది సూత్రాలు" మిషన్ ఫ్రేమ్‌వర్కును అమలులోకి తీసుకువచ్చారు. అభివృద్ధి పురోగతిని నిరంతరం కొలిచేందుకు 651 కీలక పనితీరు సూచికలతో కూడిన సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందించారు. ఇందులో 232 ఆర్థిక సూచికలు, 304 పాలన సూచికలు, 115 సామాజిక--సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన సూచికలు ఉన్నాయి. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల వరకు నెలవారీ పనితీరు నివేదికలను ప్రవేశపెట్టి, అభివృద్ధి ఫలితాలను క్రమబద్ధంగా పర్యవేక్షించే వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇక సదస్సులో 2025--26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం రూ.17.62 లక్షల కోట్ల జీఎస్డీపీతో 10.75% వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. దేశ సగటుతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతిగా పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగం 7.83% వృద్ధిని నమోదు చేయగా, చేపల పెంపకం రంగం 19.07% వృద్ధితో అత్యుత్తమ పనితీరు కనబరిచింది. నిర్మాణ రంగం 13.05%, కమ్యూనికేషన్స్ రంగం 17.05%, బ్యాంకింగ్ ఒ భీమా రంగం 15.45% వృద్ధిని సాధించాయి. పరిశ్రమల రంగం మొత్తం మీద 9.53%, సేవల రంగం 12.94% వృద్ధిని నమోదు చేశాయి. ఈ పురోగతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని సూచిస్తున్నదని అధికారులు వివరించారు. మరోవైపు జిల్లాల వారీగా పరిశీలిస్తే, బాపట్ల జిల్లా 19.19% వృద్ధితో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. విశాఖపట్నం జిల్లా రూ.1,61,009 కోట్ల జీడీపీతో రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా నిలిచింది. తలసరి ఆదాయంలో కూడా రూ.6.58 లక్షలతో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఎన్టీఆర్, కృష్ణా, తిరుపతి, ఏలూరు జిల్లాలు కూడా మంచి ఆర్థిక పురోగతిని నమోదు చేశాయి. మరోవైపు, అన్నమయ్య జిల్లా మైనస్ 1.35% ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. దీంతో ఆ జిల్లాపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం నమోదవడం ప్రాంతీయ అసమానతలను సూచిస్తున్నదని అభిప్రాయం వ్యక్తమైంది.. మరో 3 పార్టీల మద్దతు ఇదే సమయంలో 2026--27 సంవత్సరానికి మరింత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. జీఎస్డీపీని రూ.20.36 లక్షల కోట్లకు పెంచి 15.53% వృద్ధి సాధించాలన్నది ప్రధాన లక్ష్యం. వ్యవసాయ, అనుబంధ రంగం 14.04%, పరిశ్రమల రంగం 17.47%, సేవల రంగం 15.80% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపరంగాల వారీగా చూస్తే, చేపల పెంపకం రంగానికి 20.66%, నిర్మాణ రంగానికి 20.5%, మైనింగ్‌కు 18%, తయారీ రంగానికి 15.5%, వాణిజ్యం--హోటళ్లు--రెస్టారెంట్లకు 16.5%, బ్యాంకింగ్,

బీమా రంగాలకు16% వృద్ధి లక్ష్యాలను నిర్ణయించారు. తలసరి ఆదాయాన్ని రూ.2,94,507 నుంచి రూ. 3,39,404కు పెంచి 15.24% వృద్ధిని సాధించాలన్నది మరో కీలక లక్ష్యంగా పేర్కొన్నారు. 2025--26లో నమోదైన 10.75% జీఎస్డీపీ వృద్ధి రాష్ట్రానికి బలమైన ఆర్థిక పునాదిని అందించగా, 2026--27లో 15.53% వృద్ధి లక్ష్యం సాధించదగినదిగా సదస్సు విశ్వాసం వ్యక్తం చేసింది. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నెలవారీ పనితీరు ట్రాకింగ్, విలువ జోడింపు,ా× ఆధారిత పరిపాలన, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు, డేటా ఆధారిత నిర్ణయ వ్యవస్థలు కలిసి స్వర్ణ ఆంధ్ర – 2047 దిశగా రాష్ట్రాన్ని స్థిరమైన, సమగ్ర, వేగవంతమైన అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిస్తున్నాయని సదస్సు స్పష్టం చేసింది.

# రూ.2,200 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మెగా ప్లాంట్!

**విజయవాడ, మే 9, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఐకానిక్ మోటార్‌సైకిల్ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్, తన భారీ మెగా ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. సుమారు రూ. 2,200 కోట్ల పెట్టుబడితో తిరుపతి జిల్లా సత్యవేడులో ఈ తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. 1901లో సంస్థ ప్రారంభమైన తర్వాత, తమిళనాడు వెలుపల ఇంతటి భారీ స్థాయిలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్లాంట్ ద్వారా కేవలం మోటార్‌సైకిళ్ల తయారీ మాత్రమే కాకుండా, ఒక భారీ వెండర్ పార్క్ కూడా అభివృద్ధి చెందనుంది. దీనివల్ల రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు విడిభాగాలు సరఫరా చేసే అనుబంధ సంస్థలు కూడా ఆంధ్రప్రదేశ్‌కు తరలి రానున్నాయి. ఇది సత్యవేడును ప్రపంచ స్థాయి ఆటోమొబైల్ క్లస్టర్‌గా మార్చనుందిఈ ప్లాంట్ ప్రారంభం కావడంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం దాదాపు 9 లక్షల యూనిట్లు పెరగనుంది. దీంతో దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఎగుమతులలో కూడా సంస్థ మరింత దూసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. ప్రాజెక్టు కోసం సత్యవేడు మండలంలోని వన్నెలూరు గ్రామంలో 233.76 ఎకరాలు, రాళ్ళకుప్పం గ్రామంలో 42.38 ఎకరాలు కలిపి మొత్తం 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మొదటి దశలో ప్రధాన తయారీ యూనిట్‌తో పాటు ప్రత్యేక వెండర్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించారు. దీనివల్ల రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు అనుబంధంగా ఉన్న సరఫరాదారులు, భాగాల తయారీ సంస్థలు కూడా ఏపీకి తరలివచ్చే అవకాశముంది. దీని ఫలితంగా సత్యవేడు ప్రాంతం భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఆటోమొబైల్ తయారీ క్లస్టర్‌గా రూపుదిద్దుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రాజెక్టు తొలి దశను 2029 నాటికి, రెండో దశను 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీర్ఘకాలిక పారిశ్రామిక వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది కీలక ఫలితంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విస్తరణతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఎగుమతులను కూడా గణనీయంగా పెంచుకోనుంది."రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి గ్లోబల్ బ్రాండ్ ఏపీని ఎంచుకోవడం రాష్ట్ర వ్యాపార అనుకూల వాతావరణానికి నిదర్శనం. ఇది రాష్ట్రాన్ని అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతుంది" అని ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.దక్షిణ ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా మరో మెట్టు ఎక్కించే ఈ ప్రాజెక్టు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవనుంది. కియా మోటార్స్ తర్వాత ఆటోమొబైల్ రంగంలో ఏపీ సాధించిన మరో అతిపెద్ద విజయం ఇది. సత్యవేడు కేంద్రంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ చేసే ప్రయాణం ఏపీ పారిశ్రామిక భవిష్యత్తును సరికొత్త శిఖరాలకు చేరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు

# పిఠాపురం నుంచే బాబు స్టార్ట్... తమ్ముళ్లకు వార్నింగ్




**కాకినాడ, మే 9, పెన్ పవర్:** పర్సనల్ ఎజెండాలు వద్దు. మీ అభిప్రాయాలు పార్టీ మీద నెట్టొద్దు. కూటమి ముఖ్యం. పార్టీకే ప్రాధాన్యం. ఇది అర్థం చేసుకుంటే బెటర్. లేకపోతే సీరియస్ యాక్షన్ ఉంటుంది. ఇక మీ ఇష్టమంటూ లీడర్లకు, క్యాడర్‌కు ఎన్నోసార్లు క్లియర్ కట్ ఇండికేషన్ ఇస్తూ వచ్చారు సీఎం చంద్రబాబు. పై స్థాయిలో పవన్‌తో తనకు మంచి రిలేషన్ ఉంది..కలిసే ఉంటాం..కలిసే నడుస్తాం ఫిక్స్ అయిపోండని కూడా చెప్పేశారు. ఎక్కడా ఎలాంటి తేడాలు రావడానికి వీల్లేదని పలుసార్లు హెచ్చరించారు కూడా. కొందరు నేతల తీరుతో కూటమి డిస్ట్రబ్ అయ్యే పరిస్థితి వస్తే ఊరుకునేది లేదని చెప్పిన చంద్రబాబు..అన్నంత పని చేశారు.ఏకంగా పార్టీకి లాయలిస్ట్‌గా, సిన్సియర్ కార్యకర్తగా పేరున్న వర్మను పిఠాపురం ఇంచార్జ్ పదవి నుంచి తప్పించి షాక్ ఇచ్చారు చంద్రబాబు. ఆ్రలెడీ పార్టీ కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో కూడా ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారితీశారు. ఫ్లెక్సీలు, ఫెక్సీలో ఫోటో కోసం గొడవేంటి అంటూ ఇండైరెక్ట్ గా వర్మకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఆయన్ను పార్టీ ఇంచార్జ్ పదవి నుంచి తొలగించారు. అయితే తనను పిఠాపురం బాధ్యతల నుంచి తప్పించడంపై స్పందించిన వర్మ..పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వర్మ. ఫక్తు టీడీపీ కార్యకర్త. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా..పవర్‌లో ఉన్నా..వర్మది వన్ లైన్ ఎజెండా..పార్టీ కోసం పని చేయడమే. అయితే గత ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా పిఠాపురం సీటును జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు ఇచ్చారు. అప్పుడే వర్మ తన అసంతృప్తిని వ్యక్తం చేయడంతో..చంద్రబాబుతో సహా లోకేశ్ సర్దిచెప్పి భవిష్యత్‌పై భరోసా ఇచ్చారు. ఫ్యూచర్‌లో ఎమ్మెల్సీ లేకపోతే మరేదైనా ఆ స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్ ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. అందుకు తగ్గట్లుగానే అధిష్టానం మాటకు కట్టుబడి పవన్ కోసం ప్రచారం చేశారు వర్మ. ఆయన ఫ్యామిలీ కూడా పవన్ గెలుపు కోసం హార్ట్ ఫుల్‌గా క్యాంపెయిన్ చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పడ్డాక వర్మకు ఏదో ఒక పదవి ఇస్తారన్న టాక్ నడిచింది. మధ్యలో ఇద్దరు గన్‌మెన్‌లను కూడా ఇచ్చింది ప్రభుత్వం. కానీ ఇప్పటివరకు ఆయనకు ఏ పదవి దక్కలేదు. దీంతో రానురాను వర్మలో అసంతృప్తి బయటపడుతూ వచ్చింది.తనకు ఏ పదవి దక్కలేదన్న అసంతృప్తితో..ఇంటెన్షన్ వేరు..బరస్ట్ అవుతున్నది అందుకోసం కాదు అన్నట్లుగా ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉంటూ వచ్చారు. పిఠాపురంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో చంద్రబాబు ఫోటోను చిన్నగా వేశారని ఓసారి అధికారులపై సీరియస్ అయ్యారు వర్మ. మరోసారి పిఠాపురం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఫ్లెక్సీలో సీఎం ఫోటో లేదంటూ రాద్ధాంతం చేశారు. జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుతో మాటల యుద్ధం నడిచింది. దీంతో కూటమిలో కుతకుతలతో..పవన్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతలకు పొసగట్లేదన్న వార్తలు హల్‌చల్ చేశాయి. ఇక ఇలా చూసుకుంటే పోతే మొదటికే మోసం వస్తుందని భావించిన సీఎం చంద్రబాబు..కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. వర్మ పార్టీ కోసం పని చేసిన సిన్సియర్ కార్యకర్తే అయినా..ప్రస్తుత పరిస్థితుల్లో కూటమికే చంద్రబాబు ప్రయారిటీ ఇస్తున్నారన్నది ఓపెన్ సీక్రెట్ అయిపోయింది.వార్తా సేవలుఅయితే ఒక్క పిఠాపురంలోనే కాదు..రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నేతల మధ్య పొసగట్లేదు. కొన్ని చోట్ల అయితే టీడీపీ ఎమ్మెల్యేలు

టంగ్ స్లిప్ అవుతూ పార్టీకి తలనొప్పులు తెచ్చుపెడుతున్న పరిస్థితి. ఇలా అన్ని గమనించిన చంద్రబాబు..పిఠాపురం నుంచే ఆపరేషన్ స్టార్ట్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. వర్మ లాంటి నేతకే షాక్ ఇచ్చారనే ఇండికేషన్ ఒకటి అయితే..పవన్‌కు, కూటమికి చంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా ఎక్స్‌పోజ్ చేసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు పదవి నుంచి తప్పించింది వర్మనే అయినా..ఈ సెగ అందరికీ తాకేలా చేయాలన్నదే బాబు ఆలోచనగా చెప్పుకుంటున్నారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన, బీజేపీ కూడా ఇలాగే సైడ్ ట్రాక్ పడితే ఇంతే స్ట్రిక్ట్‌గా బిహేవ్ చేసేలా బాబు రూట్‌మ్యాప్ వేశారని చర్చించుకుంటున్నారు. ఏదేమైనా పిఠాపురం వర్మ విషయంలో బాబు తీసుకున్న డెసిషన్ అయితే పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది.ద

# 483 ఫేక్ న్యూస్ కేసుల్లో ఏపీ టాప్

**విజయవాడ, మే 9, పెన్ పవర్:** 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా మొత్తం 483 ఫేక్ న్యూస్ కేసులు నమోదవగా.. అందులో 203 కేసులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. దీంతో ఫేక్ న్యూస్ కేసుల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో నిలిచింది. తెలంగాణలో 139 కేసులు నమోదయ్యాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కలిపి దేశవ్యాప్తంగా నమోదైన ఫేక్ న్యూస్ కేసుల్లో దాదాపు 70 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం. సోషల్ మీడియాలో రాజకీయ అంశాలపైనే కాకుండా మతపరమైన అంశాలు, సామాజిక వివాదాలు, సాధారణ ఘటనలపైనా తప్పుడు ప్రచారాలు భారీగా పెరిగినట్లు నివేదికలో వెల్లడైంది. ఫేక్ పోస్టులు, మోర్ఫింగ్ వీడియోలు, తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ఘటనలు అధికమయ్యాయని నేషనల్ క్రైం బ్యేరో రికార్డ్స్ పేర్కొంది.ఇక సైబర్ నేరాల విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. 2024లో రాష్ట్రంలో మొత్తం 2,528 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే సైబర్ నేరాలు 8 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ యాప్స్, సోషల్ మీడియా బ్లాక్‌మెయిలింగ్, డిజిటల్ ఫ్రాడ్స్ పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం నేరాల పరంగా కూడా ఏపీలో పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు చీజ=దీ గణాంకాలు చెబుతున్నాయి. 2024లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,16,076 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా హింసాత్మక నేరాలు భారీగా పెరిగినట్లు నివేదికలో వెల్లడైంది.మహిళలపై నేరాల విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ టాప్ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే నేరాల్లో రాష్ట్రంలో 2,965 కేసులు నమోదయ్యాయి. మహిళల వేధింపుల కేసుల్లో దేశంలో మూడో స్థానంలో ఏపీ నిలవడం ఆందోళన కలిగిస్తోంది.మానవ అక్రమ రవాణా కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానంలో నిలిచినట్లు చీజ=దీ పేర్కొంది. మరోవైపు 2024లో రాష్ట్రంలో మొత్తం 898 హత్య కేసులు నమోదయ్యాయి. అంటే సగటున రోజుకు రెండు నుంచి మూడు హత్యలు జరుగుతున్నట్లు చీజ=దీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.రోడ్డు ప్రమాదాల విషయంలో కూడా ఏపీ దేశంలో 9వ స్థానంలో నిలిచింది. పెరుగుతున్న ప్రమాదాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు ప్రధాన కారణాలుగా అధికారులు భావిస్తున్నారు. చీజ=దీ నివేదికతో రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, హింసాత్మక ఘటనలపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది. ఎన్నికల సమయంలో ఫేక్ ప్రచారాలను అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# కుంకీ ఏనుగులకు ఆధార్‌లా ఓ గుర్తింపు కార్డు

**తిరుపతి, మే 9, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం గతేడాది కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఏనుగులు ప్రస్తుతం చిత్తూరు జిల్లాలోని పలమనేరు కౌండిన్య ఎలిఫెంట్ శాంక్చువరీలో ఉన్నాయి. అయితే ఈ ఏనుగులకు రెండు రోజుల క్రితం డీఎన్‌ఏ టెస్టులు నిర్వహించారు. బ్లడ్ శాంపిల్స్ సేకరించి డెహ్రాడూన్ పంపారు. ఆ టెస్ట్ రిజల్ట్స్ వచ్చిన తర్వాత ఏనుగులకు ఆధార్ కార్డులా ఓ గుర్తింపు కార్డును తగిలించనున్నారుసాధారణంగా మనుషులకు ఆధార్ కార్డులు ఉంటాయి.. ఎక్కడైనా ఏనుగులకు ఆధార్ కార్డులు ఉండటం చూశారా. ఏపీలో మాత్రం ఏనుగులకు ఆధార్ కార్డులు రాబోతున్నాయి.. అది కూడా ఆరు గజరాజులకు మాత్రమే. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్ని గమనించి అటవీశాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. చిత్తూరు జిల్లాలోని పలమనేరు కౌండిన్య ఎలిఫెంట్ శాంక్చువరీలో కుంకీ ఏనుగులు ఉన్నాయి.. వీటికి అధికారులు డీఎన్‌ఏ పరీక్షలు చేయించారు. ఈ ఏనుగుల నుంచి రెండు రోజుల క్రితం రక్త నమూనాలను సేకరించి డెహ్రాడూన్ వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్‌కు పంపారు.ఏనుగుల సంరక్షణ, పరిరక్షణ, శాస్త్రీయ అధ్యయనాల నిమిత్తం అధికారులు ఈ డీఎన్‌ఏ పరీక్షలు చేయించి ఆధార్ కార్డులా ఉండేట్టు ఓ గుర్తింపు కార్డును ఏనుగుకు తగిలించనున్నారు. డెహ్రాడూన్ వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ నుంచి టెస్టుల ఫలితాలు రాగానే ఆ వివరాలతో ఏనుగుకు ఒక గుర్తింపు కార్డును జారీ చేస్తారు. ఈ కుంకీ ఏనుగులకు ఇది ఆధార్ కార్డులా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ వివరాలతో రాబోయే రోజుల్లో ఏనుగులకు జన్యుపరమైన సమస్యలకు వైద్యంతో పాటు వాటి ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు అంటున్నారు. భవిష్యత్తు అవసరాలని గమనించి గజరాజులకు సంబంధించిన సమగ్ర వివరాల కోసం డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా అటవీశాఖ అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి అక్కడి నుంచి కుంకీ ఏనుగుల్ని రప్పించిన విషయం తెలిసిందే. అభిమన్యు, కృష్ణ, దేవ, జయంత్, రంజన్, వినయ్ అనే ఆరు కుంకీ గజరాజుల్ని తీసుకొచ్చి చిత్తూరు జిల్లా పలమనేరు క్యాంపులో ఉంచారు. ఈ కుంకీ ఏనుగుల దర్వారా అడవిలోని ఏనుగులు గ్రామాల మీదకు రాకుండా మళ్లించడానికి శిక్షణ ఇచ్చారు. రెండుసార్లు ఏనుగులు గ్రామాల మీదకు రాకుండా అటవీ ప్రాంతంవైపు మళ్లించే ప్రక్రియను విజయవంతం చేశారు. కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగుల్ని తీసుకురావడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడి ప్రభుత్వ పెద్దలతో చర్చించారు. గతేడాది కుంకీ ఏనుగుల్ని కర్ణాటక నుంచి ఏపీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

# కూటమి గూటికి వైసీపీ ఎమ్మెల్యేలు



**విజయవాడ, మే 9, పెన్ పవర్:** ప్రస్తుతం కూటమిలో ఎమ్మెల్యేలుగా ఉన్న వారిలో కొంత మంది వైసీపీకి టచ్ లో ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇటీవల వైసిపి నాయకులు సైతం అవును... కొందరు టచ్ లో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఇది వాస్తవమేనా.. అసలు ఆ పరిస్థితి ఎందుకు వస్తుంది.. అనేది రాజకీయంగా ఆసక్తిగా మారింది. నిజానికి ఇలాంటి పరిస్థితి ఉంటుందని ఎవరూ ఊహించరు. కానీ రాష్ట్రంలో కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అలాంటి వారిని వైసిపి నాయకులు తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు అయితే చేస్తున్నారు..కానీ ఎవరూ ఈ విషయంలో బయటపడటం లేదు. వచ్చే ఎన్నికల నాటికి కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా వైసిపి చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలోనే ఇప్పుడు కొంత మంది ఎమ్మెల్యేలు తమ వైపు ఉన్నారని చెబుతుండడం ఆసక్తిగా మారింది. అయితే, ఇప్పటికిప్పుడు దీనివల్ల ఇటు కూటమికి వచ్చిన నష్టం కానీ అటు వైసిపికి వచ్చిన లాభంగానీ ఏమీ కనిపించడం లేదు. ఇది కేవలం ప్రచారం మాత్రమే. ఇది ఒక రకంగా ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న పరోక్ష వ్యతిరేక ప్రచారంగా కూడా పరిశీలకులు భావిస్తున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని.. పాలనకు కూడా వ్యతిరేకంగా ఉన్నారని.. చెప్పడం ద్వారా ప్రభుత్వాన్ని పలుచన చేసే పరిస్థితి ఏర్పడుతుంది. అటు సీమ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకు కొంతమంది ఎమ్మెల్యేల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న మాట వాస్తవమే. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వారు అసంతృప్తితోనే ఉన్నారు. ఈ విషయంపై పార్టీలోనూ ప్రభుత్వంలోనూ చర్చ కూడా నడుస్తోంది. ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. బిజెపిలో ఆదినారాయణ రెడ్డి నుంచి జనసేనలో లోకం మాధవి వరకు కూడా చాలామంది అసంతృప్తితో ఉన్నారు. ఇక, టిడిపిలో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. అయితే, ఎప్పటికప్పుడు ఆయా పార్టీలు నేతలతో మాట్లాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని చక్కదిద్దుకునే దిశగా పని చేస్తున్నారు. కలివిడిగా ముందుకు సాగాలని చెబుతున్నారు. దీంతో తరచుగా వస్తున్న విభేదాలు ఒకింత సమస్యగా మారే పరిస్థితి ఏర్పడింది. కానీ, ఈ సమయంలోనే వైసీపీ ఇలాంటి నేతలను తమ వైపు ఉన్నారని చెప్పుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తుందన్న వాదన బలంగా వినిపిస్తోందిఇది నిజం కాదని, కొంతమందిలో అసంతృప్తి ఉన్న మాట వాస్తవమేనని అయినంత మాత్రాన వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్టు కాదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఇక జనసేనలోనూ ఈ తరహా చర్చ నడుస్తున్నప్పటికీ ఎవరు పార్టీ వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. బిజెపిలో ఈ విషయంపై నాయకులు మౌనంగా ఉన్నారు. ముఖ్యంగా ఆదినారాయణ రెడ్డి వంటి సీనియర్ నాయకుడి వ్యవహారంలో ఎవరు మాట్లాడటం లేదు. ఇక, ఉత్తరాంధ్రలో విష్ణుకుమార్ రాజు కూడా తీవ్ర అసంతృప్తి తో ఉన్న మాట వాస్తవమే. అయినప్పటికీ ఆయన పార్టీని వదిలి వెళ్లే టైపు నాయకుడు కాకపోవడం విశేషం. మొత్తంగా చూస్తే వైసిపి చేస్తున్న ఎమ్మెల్యేల ప్రచారం కేవలం రాజకీయం కోసమేనని స్పష్టమవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# హాట్ టాపిక్: సువేందుకు.. పెళ్లయిందా.. లేదా?!



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పీఠాన్ని తొలిసారి బీజేపీ దక్కించుకున్న నేపథ్యంలో ఆ పార్టీ తరఫున సువేందు అధికారి సీఎం సీటును సొంతం చేసుకున్నారు. తాజాగా శనివారం జరిగిన కార్యక్రమంలో సువేందు ఒక్కరే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి పలువురు కేంద్ర మంత్రులు.. సీనియర్లు హాజరయ్యారు. ఇక, ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సువేందు అధికారి గురించి.. ప్రస్తుతం నెటిజన్లు జోరుగా శోధిస్తున్నారు. ఆయన జీవిత విశేషాలతోపాటు.. భార్య, పిల్లలు వంటి అనేక విషయాలను కూడా విచారిస్తు న్నారు. అదేసమయంలో ఆయన ఆస్తిపాస్తులను కూడా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా గూగుల్‌లో ఎక్కువ మంది శోధించిన పేరు సువేందు అధికారి కావడం గమనార్హం. ప్రస్తుత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి వయసు 55 సంవత్సరాలు. ఆయన వివాహం చేసుకోలేదు. ఆయన సోదరుడు దివ్యక్ అధికారి ఎంపీగా ఉన్నారు. అయితే.. బెంగాల్ ప్రజలకు అవివాహిత ముఖ్యమంత్రులు వరసుగా వస్తుండడం గమనార్హం. ఇప్పటి వరకు 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన మమతా బెనర్జీ.. అవివాహితురాలు కావడం గమనార్హం. తాజాగా సువేందుకు కూడా వివాహం కాలేదు.

ఇక, ఆస్తిపాస్తుల విషయానికి వస్తే.. వీరి కుటుంబం ఆది నుంచి రాజకీయాల్లోనే ఉంది. తాత, తండ్రి కూడా.. రాజకీయాల్లో తలపండిన నాయకులు, కేంద్రంలో మంత్రులుగా కూడా పనిచేశారు. దీంతో ఆస్తికి కొదవలేదు. మరోవైపు.. సువేందు విద్యార్హతల విషయానికి వస్తే..ఆయన ఎం.ఏ. వరకు చదువుకున్నారు. దీనికి మించి.. ఆయనకు ప్రజాదరణ ఎక్కువగా ఉండడం గమనార్హం. దాదాపు 30 ఏళ్లుగా ఆయన ఎక్కడ నుంచి పోటీ చేసినా.. గెలుపు తప్ప ఓటమి అనే మాటే లేదు. అంతేకాదు.. తనకు రాజకీయంగా బాటలు ఏర్పరిచిన మమతా బెనర్జీని సైతం ఆయన గత, ప్రస్తుత ఎన్నికల్లో రెండు సార్లు ఓడించారు.

### ఇద్దరు ఎమ్మెల్యేలే.. కానీ డిప్యూటీ సీఎం పదవి డిమాండ్..

# విజయ్ ప్రభుత్వానికి వీసీకే షాక్!



తమిళనాడు రాజకీయ యవనికపై ఇప్పుడు సరికొత్త సమీకరణాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దశాబ్దాలుగా ద్రవిడ దిగ్గజాలైన డీఎంకే, అన్నాడీఎంకేల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరుకు భిన్నంగా ఇప్పుడు చిన్న పార్టీలు 'కింగ్‌మేకర్' పాత్రలోకి రావడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ముఖ్యంగా దళిత హక్కుల గళంగా గుర్తింపు పొందిన విడుతలై చిరుతైగల్ కచ్చి (వీసీకే) ఇప్పుడు అధికార పీఠాన్ని శాసించే స్థాయికి చేరడం గమనార్హం.

**విముక్తి చిరుతల ప్రస్థానం.. సామాజిక పోరాటం నుండి రాజకీయ శక్తి వరకు...**

"విడుతలై చిరుతైగల్ కచ్చి" అంటే "విముక్తి చిరుతలు" అని అర్థం. ఈ పార్టీ పునాదులు 1982లో పడ్డాయి. మలైచామీ నేతృత్వంలో "దళిత్ పాంథర్స్ ఆఫ్ ఇండియా (డీపీఐ)"గా ప్రారంభమైన ఈ ఉద్యమం.. 1989లో తిరుమావళవన్ రాకతో రాజకీయ మలుపు తిరిగింది. ఫోరెన్సిక్ విభాగంలో తన వృత్తిని వదులుకుని, అణగారిన వర్గాల కోసం క్షేత్రస్థాయిలో పోరాడిన తిరుమావళవన్, వీసీకేని తమిళనాడులోని బలమైన సామాజిక శక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దారు.

ఆరంభంలో ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉన్న ఈ పార్టీ 1999 తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగింది. అప్పటి నుండి వ్యూహాత్మక పొత్తులతో తన బలాన్ని పెంచుకుంటూ వచ్చింది. 2001లో డీఎంకేతో 2006లో ఏఐడీఎంకేతో ఆపై మళ్ళీ మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి అనుగుణంగా పొత్తులు మారుస్తూ అసెంబ్లీలో తన ఉనికిని చాటుకుంది.

**2026 ఎన్నికల ఫలితాలు.. చిన్న పార్టీలదే అసలు హవా!**

ప్రస్తుత 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తమిళనాట ఒక విచిత్రమైన పరిస్థితిని కల్పించాయి. తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, సినీ నటుడు విజయ్ ముఖ్యమంత్రి పీఠానికి చేరువవుతున్న తరుణంలో కేవలం రెండు సీట్లు గెలుచుకున్న వీసీకే ఇప్పుడు అత్యంత శక్తివంతమైన పార్టీగా అవతరించింది.

విజయ్ నేతృత్వంలోని కూటమి మద్దతు ప్రస్తుతం మ్యాజిక్ ఫిగర్ అయిన 118 వద్దే ఉండటంతో ప్రతి ఒక్క ఎమ్మెల్యే మద్దతు ప్రభుత్వం మనుగడకు అత్యవసరమైంది. ఒక్క ఎమ్మెల్యే పక్కకు తప్పుకున్నా ప్రభుత్వం పడిపోయే ప్రమాదం ఉండటంతో చిన్న పార్టీలు తమ రాజకీయ బేరసారాలకు పదును పెట్టాయి.

**డిప్యూటీ సీఎం డిమాండ్: హాట్ టాపిక్‌గా మారిన వీసీకే వ్యూహం**

కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వీసీకే ఏకంగా డిప్యూటీ సీఎం పదవిని డిమాండ్ చేయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. "అధికారంలో భాగస్వామ్యం లేకపోతే మద్దతుకు అర్థం లేదు" అన్న ధోరణిలో వీసీకే నాయకత్వం ఉండటం విజయ్‌కు సవాలుగా మారింది.

ప్రభుత్వం ఇంకా కొలువుదీరకముందే ఈ స్థాయి డిమాండ్లు వినిపిస్తుండటంపై రాజకీయ విశ్లేషకులు భిన్నంగా స్పందిస్తున్నారు. చిన్న పార్టీల అండ లేకుండా అడుగు ముందుకు వేయలేని స్థితిలో విజయ్ ఉండటంతో ఆయన ఈ ఒత్తిళ్లను ఎలా అధిగమిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**విజయ్ ముందున్న సవాళ్లు.. సినిమాలా రాజకీయాలు సులభం కావు!**

వెండితెరపై మాస్ లీడర్‌గా కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించిన విజయ్... ఇప్పుడు నిజ జీవిత రాజకీయ రణరంగంలో పరీక్షను ఎదుర్కొంటున్నారు. కేవలం ప్రజాదరణతో ఎన్నికల్లో నెగ్గవచ్చు కానీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు స్థిరంగా నడపడం అనేది కత్తిమీద సామే.వీసీకే వంటి పార్టీల భారీ డిమాండ్లను నెరవేరిస్తే ఇతర మిత్రపక్షాల నుండి కూడా అదే స్థాయి డిమాండ్లు వచ్చే అవకాశం ఉంది. కేవలం ఒక్క సీటు మెజారిటీతో ప్రభుత్వం నడపడం అంటే నిరంతరం 'రిసార్ట్ రాజకీయాల' భయం వెంటాడటమే. డీఎంకే అన్నాడీఎంకే వంటి అనుభవం ఉన్న పార్టీలు ఈ అస్థిరతను తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తాయి.తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు ఒక సంధి కాలంలో ఉన్నాయి. ప్రజాదరణకు, రాజకీయ చతురతకు మధ్య జరుగుతున్న ఈ పోరులో విజయ్ ఏ మేరకు సమతౌల్యం పాటిస్తారో వేచి చూడాలి. చిన్న పార్టీల ఆశలు, పెద్ద పార్టీల ఎత్తుగడల మధ్య తమిళనాట సరికొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది.

# టీవీకే కార్యకర్త ఆత్మాహుతి యత్నం.. అన్‌కండీషనల్ సపోర్ట్‌కు వీసీకే గ్రీన్ సిగ్నల్.. విజయ్ కష్టాలు తీరినట్టేనా?

తమిళనాడు రాజకీయ యవనికపై అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధికార పీఠాన్ని అధిరోహించే దిశగా అడుగులు పడుతుండగా అటు కార్యకర్తల భావోద్వేగాలు, ఇటు రాజకీయ సమీకరణాలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా ఒక కార్యకర్త ఆత్మాహుతి యత్నం చేయడం.. మరోవైపు వీసీకే బేషరతు మద్దతు ప్రకటించడం వంటి పరిణామాలు విజయ్ రాజకీయ భవిష్యత్తును కీలక మలుపు తిప్పాయి.

**విజయ్ సీఎం కావాలని కార్యకర్త ఆత్మాహుతి యత్నం**

విజయ్ ముఖ్యమంత్రి కావాలని, టీవీకే ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటూ తిరునెల్వేలికి చెందిన ఇసక్కియప్పన్ అనే వీరాభిమాని, పార్టీ కార్యకర్త ఆత్మాహుతికి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతోందన్న మనస్తాపంతో అతను తన ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇసక్కియప్పన్ ఇలాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడం ఇదే మొదటిసారి కాదు. నాలుగు నెలల క్రితం కూడా విజయ్ రాజకీయ విజయాలను కాంక్షిస్తూ తన చెంపలను ఇనుప చువ్వతో పొడుచుకుని నిరసన వ్యక్తం చేశాడు. తాజా ఘటనతో టీవీకే నాయకత్వం దిగ్భ్రాంతికి గురైంది. అభిమానం ఉండాలి కానీ.. అది ప్రాణాలు తీసుకునే స్థాయికి వెళ్లకూడదని, కార్యకర్తలు సంయమనం పాటించాలని పార్టీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బేషరతు మద్దతుకు వీసీకే మొగ్గు.. మారిన సమీకరణాలు**

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటులో నెలకొన్న ప్రతిష్టంభనకు వీసీకే నిర్ణయంతో తెరపడే అవకాశం కనిపిస్తోంది.





ఇప్పటివరకు 'డిప్యూటీ సీఎం' పదవి కావాలని పట్టుబట్టిన విడుతలై చిరుతైగల్ కచ్చి (వీసీకే).. ఇప్పుడు అనూహ్యంగా వెనక్కి తగ్గింది. విజయ్ నేతృత్వంలోని టీవీకేకు ఎటువంటి షరతులు లేకుండా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.చెన్నైలోని ఒక ప్రముఖ హోటల్‌లో టీవీకే ముఖ్య నేతలు, వీసీకే ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో డీఎంకే, బీజేపీ వంటి ప్రధాన ప్రత్యర్థులను ఎదుర్కోవాలంటే చీలికలు లేకుండా కలిసి సాగడమే శ్రేయస్కరమని వీసీకే భావిస్తోంది. ఈ క్రమంలోనే అధికారిక ప్రకటన వెలువడడమే తరువాయి అని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**విజయ్ కష్టాలు తీరినట్టేనా?**

ఒకవేళ వీసీకే మద్దతు అధికారికంగా ఖరారైతే అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 'మ్యాజిక్ ఫిగర్' విజయ్ సునాయాసంగా అందుకుంటారు. దీనివల్ల తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త శకం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వీసీకే మద్దతుతో టీవీకే కూటమి బలమైన శక్తిగా మారుతుంది. ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ నుంచి ఆహ్వానం అందే అవకాశం మెరుగుపడుతుంది. అటు కార్యకర్తల భావోద్వేగాలను నియంత్రించడం, ఇటు మిత్రపక్షాలను కలుపుకుపోవడం విజయ్‌కు పెద్ద పరీక్షే.

విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే క్షణాల కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. రాజకీయ వ్యూహాలు ఫలించి, మద్దతు కూడితే విజయ్ కష్టాలు తీరినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.

# ఎట్టకేలకు ఓటమిని అంగీకరించిన మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా ఎన్నికల ఫలితాలపై రగులుతున్న రాజకీయ సెగలు, ఇప్పుడు ఒక చిన్న సోషల్ మీడియా అప్‌డేట్‌తో సరికొత్త మలుపు తిరిగాయి. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన అధికారిక సోషల్ మీడియా వేదిక ఎక్స్ బయోలో చేసిన మార్పు ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**బయోలో మార్పు.. చర్చకు దారితీసిన సంకేతం**

ఇప్పటివరకు తన ప్రొఫైల్ బయోలో " పశ్చిమ బెంగాల్ ప్రస్తుత ముఖ్యమంత్రి అని గర్వంగా పేర్కొన్న దీదీ, తాజాగా దాన్ని తొలగించారు. దాని స్థానంలో పశ్చిమ బెంగాల్ శాసనసభ 15వ, 16వ , 17వ ముఖ్యమంత్రి అని అప్‌డేట్ చేశారు. అంటే ఆమె తాను గత మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసినట్లు మాత్రమే పేర్కొన్నారు తప్ప, ప్రస్తుతం అధికారంలో ఉన్నట్లు సూచించే 'ప్రస్తుత' అనే పదాన్ని తొలగించారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. మమతా బెనర్జీ వంటి సీనియర్ నేత తన సోషల్ మీడియాలో ఇలాంటి మార్పు చేశారంటే, అది కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదు.. దాని వెనుక బలమైన రాజకీయ సంకేతం ఉంది. తాను ప్రస్తుత ముఖ్యమంత్రినని చెప్పకుండా గత కాలానికి పరిమితం చేసుకోవడం ద్వారా ఆమె పరోక్షంగా ఎన్నికల ఫలితాలను లేదా మారిన రాజకీయ పరిస్థితులను అంగీకరించినట్లుగా భావిస్తున్నారు.

**ఎన్నికల సంఘంపై ఆరోపణలు.. పోరాట బాట**

ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుండి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. భారత ఎన్నికల సంఘం (ఈసీ) నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని, బీజేపీకి అనుకూలంగా పని చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆమె నిరంతరం ఆరోపిస్తున్నారు. ఈవీఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రజల తీర్పును తారుమారు చేశారని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు ఆమె అధికారికంగా తన ఓటమిని ఒప్పుకోలేదు సరే కదా సీఎం పదవికి రాజీనామా కూడా సమర్పించలేదు.



అయితే, బయో మార్పుతో ఆమె తన వ్యూహాన్ని మార్చుకున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బీజేపీ కౌంటర్.. "ప్రజల తీర్పు ఇదే"**

మమతా బయో మార్పుపై బీజేపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు. ప్రజలు తృణమూల్ కాంగ్రెస్ అరాచక పాలనను అంతం చేశారని... అది ఇప్పుడు దీదీకి కూడా అర్థమైందని వారు విమర్శిస్తున్నారు. అవినీతి, బంధుప్రీతి మరియు హింసాత్మక రాజకీయాల వల్లే టీఎంసీ ఈ స్థితికి చేరుకుందని, మమతా బెనర్జీ తన ఓటమిని పరోక్షంగానైనా ఒప్పుకోక తప్పలేదని బీజేపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**సోషల్ మీడియాలో జోరుగా చర్చ**

ఈ పరిణామంపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు."మమతా బెనర్జీ చివరకు నిజాన్ని గ్రహించారు, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాలి" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇది కేవలం సమాచారాన్ని అప్‌డేట్ చేయడం మాత్రమేనని.. దీనికి రాజకీయ రంగు పులమడం అనవసరమని వాదిస్తున్నారు.

**రానున్న రోజుల్లో ఏం జరగబోతోంది?**

పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో మమతా బెనర్జీ ఒక బలమైన శక్తి. అటువంటి నేత తన హోదా విషయంలో తీసుకున్న ఈ చిన్న నిర్ణయం వెనుక పెద్ద వ్యూహమే ఉండి ఉండవచ్చు. ఆమె ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారా? లేక చట్టపరమైన పోరాటాన్ని కొనసాగిస్తారా? అనేది ఇంకా స్పష్టత లేదు. ఏది ఏమైనప్పటికీ ఈ "ఎక్స్ బయో" వ్యవహారం బెంగాల్ రాజకీయాల్లో ఒక పెద్ద కుదుపుకు కారణమైందని చెప్పవచ్చు. రానున్న కొద్ది గంటల్లో కోల్‌కతా రాజకీయ కేంద్రంగా ఎలాంటి కీలక ప్రకటనలు వెలువడతాయో అని యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# 'సువేందు అవినీతి పరుడు'.. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ దాడి..

రాజకీయాల్లో 'శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు' అనే మాట పశ్చిమ బెంగాల్ తాజా పరిణామాలను చూస్తుంటే అక్షరాలా నిజమనిపిస్తోంది. ఒకప్పుడు ఏ వ్యక్తిని అయితే ప్రధాని తీవ్రంగా విమర్శించారో, ఇప్పుడు అదే వ్యక్తి రాష్ట్ర పగ్గాలు చేపట్టడం అనేది రాజకీయ వ్యూహాల్లో భాగమే అయినప్పటికీ, సోషల్ మీడియా పుణ్యమా అని పాత వీడియోలు బయటకు వచ్చి పాలకులను ఇరకాటంలో పడేస్తున్నాయి. విమర్శలకు పదును పెడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పాత వీడియోను అస్త్రంగా వాడుకోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. బీజేపీ నేత సువేందు అధికారి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఇవాళ (09 మే, 2026) ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ఈ సందర్భంగా ప్రధాని మోదీ గతంలో ఆయనపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**కాంగ్రెస్ వైరల్ వీడియో..**

సువేందు అధికారి నియామకాన్ని తప్పుపడుతూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా విమర్శల వర్షం కురిపించింది. బెంగాల్‌లో సువేందు అధికారి అత్యంత అవినీతిపరుడు అంటూ ప్రధాని మోదీ 2016లో చేసిన ఆరోపణల వీడియోను కాంగ్రెస్ పోస్ట్ చేసింది. అప్పట్లో అవినీతిపరుడిగా ముద్ర వేసిన వ్యక్తిని ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఎలా నియమిస్తారని కాంగ్రెస్ మండిపడింది.'అందినంత దోచుకో.. నాకు కూడా వాటా ఇవ్వు.. అవినీతిని నలుదిక్కులా విస్తరించు.. ఇదే మోదీ ఫిలాసఫీ' అంటూ కాంగ్రెస్ ధ్వజమెత్తింది.

**సువేందు రాజకీయ ప్రయాణం**

ముఖ్యమంత్రి పీఠం దక్కించుకున్న సువేందు అధికారి రాజకీయ ప్రస్థానం ఎన్నో మలుపులతో సాగింది. తొలుత తృణమూల్ కాంగ్రెస్‌లో (ఽవీజ) కీలక నేతగా ఉన్న సువేందు, 2020లో ఆ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో (దీజ్రీ) చేరారు. చాలా సంవత్సరాలు పార్టీని ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడ్డారు. గతంలో ఆయన ఓటమి పాలయ్యారు. ఈ సారా స్వయానా ఆయన టీఎంసీ సీఎం మమతా బెనర్జీపై అధిక మెజారిటీతో గెలుపొందారు. ఇవాళ ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

**రాజకీయాల్లో నైతికతపై చర్చ**

ఈ పరిణామం రాజకీయాల్లో సిద్ధాంతాల కంటే అధికారమే ముఖ్యమా? అనే చర్చకు దారితీస్తోంది. గతంలో చేసిన విమర్శలను పక్కన పెట్టి, రాజకీయ అవసరాల కోసం నాయకులను చేర్చుకోవడం, వారికి కీలక పదవులు ఇవ్వడంపై సామాన్యుల్లో కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాత వీడియోలు, పాత ప్రకటనలు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉండడంతో, రాజకీయ నాయకులు తమ మాటలపై నిలబడటం ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది.

2016లో సువేందు అధికారిని అత్యంత అవినీతిపరుడంటూ స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించిన పాత వీడియోను కాంగ్రెస్ ఇప్పుడు తెరపైకి తెచ్చి, బీజేపీ ద్వంద్వ నీతిని ఎండగడుతోంది. అధికార దాహంతోనే పాత విమర్శలను పక్కన పెట్టి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తికే ముఖ్యమంత్రి పీఠాన్ని అప్పగించారని కాంగ్రెస్ చేస్తున్న ఈ విమర్శలు ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ నుంచి వచ్చి బీజేపీలో చేరిన సువేందు అధికారికి పశ్చిమ బెంగాల్ పగ్గాలు అప్పగించడం వెనుక బీజేపీ తనదైన రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తోంది. 2020లో పార్టీ మారిన తర్వాత సువేందుపై ఉన్న పాత ఆరోపణలన్నీ మరుగున పడిపోయాయా అనే ప్రశ్నలను ఇప్పుడు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్నారు.పశ్చిమ బెంగాల్‌ను తమ వశం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్న బీజేపీకి సువేందు అధికారి ఒక బలమైన అస్త్రంగా మారారు. అయితే, ప్రధాని గతంలో చేసిన ఆరోపణలే ఇప్పుడు ఆయనకు, పార్టీకి ఇబ్బందిగా మారడం రాజకీయ చమత్కారం. ఈ విమర్శల మధ్య సువేందు అధికారి బెంగాల్‌లో ఎటువంటి పాలన అందిస్తారో వేచి చూడాలి.

# తప్పుడు జీఅశీ నంబరుకు రీఛార్జ్ చేసారా..? కంగారు పడకండి ఇలా డబ్బులు వెనక్కొస్తాయ్

దేశీయ టెలికాం రంగంలో జియో రాక పెద్ద మార్పులకు దారితీసిన సంగతి తెలిసిందే. జియో ఎంట్రీతో బన్డిల్డ్ సర్వీసెస్ కాన్సెప్ట్ అమలులోకి వచ్చింది. అంటే నెట్, కాల్స్, మెసేజీలకు ప్రత్యేక రీఛార్జీల అవసరం లేకుండా పోయింది. దీంతో గతంలో మాదిరిగా చిన్న చిన్న మట్నత్తాల్లో కాకుండా కనీసం రూ.200 పెట్టాల్సి వస్తోంది. ఇలాంటి టైంలో ఆత్రంగానో, తొందరలోనో ఒక నంబర్‌కు బదులు మరో నంబర్‌కు రీఛార్జ్ చేస్తే.. గుండె ఆగినంత పని అవుతుంది. పెట్టిన పైసలు గోవిందా అని బాధపడే రోజులు పోయాయి. తన కస్టమర్ల బాధను అర్థం చేసుకున్న రిలయన్స్ జియో.. తప్పుడు రీఛార్జ్ సొమ్మును వెనక్కి ఇచ్చే క్రేజీ ఆప్షన్‌ను తీసుకొచ్చింది తెలుసా.




ముందుగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఈ రీఫండ్ సౌకర్యం కేవలం రిలయన్స్ జియో కస్టమర్లకు మాత్రమే. అదీ కూడా రీఛార్జ్‌ను కేవలం వీఎజీఅశీ యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేసినోళ్లకే ఈ వెసులుబాటు ఉంటుంది. పొరపాటున ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా రీఛార్జ్ చేసి ఉంటే మాత్రం ఈ రీఫండ్ అవకాశం ఉండదని గుర్తుంచుకోండి.

**స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ఇదే:**

పొరపాటు జరిగిందని తెలిసిన వెంటనే ఆందోళన చెందకుండా ఈ కింది స్టెప్స్ ఫాలో అవ్వండి. ముందుగా మీ ఫోన్‌లోని వీఎజీఅశీ యాప్‌ను ఓపెన్ చేసి మీ అకౌంట్‌తో లాగిన్ అవ్వాలి. అందులో ట్రాన్సాక్షన్ హిస్టరీలో మీరు తప్పుగా చేసిన లేటెస్ట్ రీఛార్జ్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. అక్కడ మీకు ఋఅఎవశ్రీ,ౌశ్రీఖఅ ఆప్షన్ కనిపిస్తుంది దానిపై క్లిక్ చేయాలి. రీఛార్జ్ ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో కారణాన్ని పేర్కొని రిక్వెస్ట్ పంపాలి.

ఈ క్రేజీ ఫీచర్‌లో ఉన్న అసలైన ట్విస్ట్ ఏంటంటే.. సమయం. పొరపాటున వేరే నంబర్‌కు రీఛార్జ్ చేసిన 3 గంటల లోపు మాత్రమే మీరు రీఫండ్ రిక్వెస్ట్ పంపాల్సి ఉంటుంది. ఆ గడువు దాటితే మాత్రం

జియో మీ రిక్వెస్ట్ అంగీకరించదు. మీరు రిక్వెస్ట్ పంపిన తర్వాత జియో టీమ్ దానిని వెరిఫై చేసి.. అది నిజంగానే తప్పుగా జరిగిన రీఛార్జ్ అని తేలితే కొన్ని గంటల్లోనే డబ్బు అకౌంట్‌కు వాపసు చేస్తుంది. సో ఇకపై జియో రీఛార్జ్ చేసేటప్పుడు నంబర్ తప్పు పడితే హైరానా పడకుండా స్మార్ట్‌గా వీఎజీఅశీ యాప్ తో వెనక్కి పొందం

# కేసుల నుంచి తప్పుకునేందుకే ఈ విన్యాసాలా? అషురెడ్డి ఫేక్ ఎంగేజ్‌మెంట్‌పై నెటిజన్ల ఫైర్!



బిగ్‌బాస్ బ్యూటీ అషురెడ్డి ఎప్పుడు ఏం చేసినా అదో సంచలనమే. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. నిన్న ( ఏప్రిల్ 8, 2026 )ఎంగేజ్‌మెంట్ రింగ్ చూపిస్తూ.. ఓ మిస్టరీ మ్యాన్ చేతిలో చేయి వేసి ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేశాయి. అయితే, ఆమె చుట్టూ ఉన్న కాంట్రవర్సీల నేపథ్యంలో ఈ పెళ్లి ముచ్చట నిజమేనా అంటూ అంతా సందేహం పడ్డారు. లేటెస్ట్ గా ఈ వైరల్ ఎంగేజ్‌మెంట్‌పై అషురెడ్డి క్లారిటీ ఇస్తూ మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్ ఇచ్చింది.

అషురెడ్డి లేటెస్ట్ గా తన ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిఫికేషన్ ఇస్తూ.. కళ్లతో చూసేది, చెవులతో వినేది ఎప్పుడూ నిజం కాకపోవచ్చు. రియల్‌గా అనిపించే ప్రతిదీ నిజం కాదు.. నమ్మే ముందు ఆలోచించండి అంటూ అసలు గుట్టు విప్పింది. నిజానికి ఆ ఫొటోలు 'జియోహాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ అవుతున్న 'విక్రమ్ ఆన్ డ్యూటీ' వెబ్ సిరీస్ షూటింగ్‌లోనివి. అందులో ఆమెతో కనిపించిన ఆ మిస్టరీ హ్యాండ్ మరెవరిదో కాదు.. బిగ్‌బాస్ సీజన్ 8 విన్నర్ నిఖిల్ మలియక్కల్‌ది! ఆ సిరీస్ ప్రమోషన్స్ కోసమే అషురెడ్డి ఇలా ప్రాంక్ చేయడంతో జనాలు తలలు పట్టుకుంటున్నారు. కేసుల నుంచి జనాల అటెన్షన్ డైవర్ట్ చేయడానికే ఈ డ్రామాలు అంటూ నెటిజన్లు ఫైర్ అవుతున్నారు.

**రూ.9.5 కోట్ల చీటింగ్ కేసు!**

ఈ ఎంగేజ్‌మెంట్ సస్పెన్స్‌కు అంత క్రేజ్ రావడానికి మరో ముఖ్య కారణం ఉంది. ఆమె చుట్టూ నడుస్తున్న కోర్టు కేసులు. ధర్మేంద్ర అనే ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తనను పెళ్లి పేరుతో నమ్మించి అషురెడ్డి దాదాపు రూ.9.5 కోట్లు నొక్కేసిందని హైదరాబాద్ సిసిఎస్ (CCS) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ భారీ మోసం కేసు ప్రస్తుతం విచారణలో ఉంది. ఈ కేసును కొట్టేయాలంటూ అషురెడ్డి, ఆమె తల్లి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించినా ఊరట లభించలేదు. దీనికితోడు, సోమవారం విచారణకు హాజరుకావాలంటూ హైదరాబాద్ పోలీసులు ఆమెకు నోటీసులు కూడా జారీ చేశారు.

**వివాదాల కేరాఫ్ అడ్రస్!**

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ స్టార్ట్ చేసి.. జూనియర్ సమంతగా పాపులర్ అయిన అషురెడ్డి.. బిగ్‌బాస్‌తో క్రేజ్ తెచ్చుకుంది. గ్లామరస్ ఫొటోషూట్లు, వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ (RGV) తో ఆమె చేసిన బోల్డ్ ఇంటర్వ్యూలు గతంలో పెద్ద దుమారమే రేపాయి. ఇప్పుడు కోట్లలో చీటింగ్ కేసు నడుస్తున్న టైమ్‌లో కూడా ఇలాంటి 'ఫేక్ ఎంగేజ్‌మెంట్' గిమ్మిక్కులతో అషురెడ్డి వార్తల్లో నిలవడం హాట్ టాపిక్‌గా మారింది.

# తాగేటోళ్ల కంటే మద్యం అలవాటు లేనోళ్లకే ఫ్యాటీ లివర్ సమస్య.. మీ వయసు 35 ఏళ్ల లోపు ఉంటే వెంటనే చెక్ చేసుకోండి !

మద్యం సేవించే వాళ్లపైన ఈ సొసైటీలో ఉండే అభిప్రాయం ఏంటో చెప్పండి. తాగుబోతులు.. తాగి తాగి ఎప్పుడో పోతారో తెలియదు. లోపల లివర్, కిడ్నీలు పాడై ఉంటాయి..! ఇవే కదా వాళ్ల గురించి తాగనోళ్లు మాట్లాడుకునేవి. కానీ ఇక నుంచి ఆ మటలు బంద్ చెయ్యాలె. ఎందుకంటే తాగుబోతులే కాదు.. తాగనోళ్లు అంతకంటే డేంజర్ లో పడుతున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య.. మందుబాబులకంటే తాగనోళ్లకే ఎక్కువ వస్తుందంట. 35 ఏళ్ల లోపు ఉండే యువకులు మరీ డేంజర్ రిస్క్ లో పడుతున్నట్లు స్టడీస్ చెబుతున్నాయి. అవేంటో.. ఎందుకో తెలుసుకుందాం.




ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అందరినీ వేధిస్తున్న సమస్య ఫ్యాటీ లివర్. 20 నుంచి 30 పై బడిన వాళ్లు అంటే ముఖ్యంగా 35 ఏళ్ల లోపు ఉన్న వాళ్లు.. తాగుడు అలవాటు లేకపోయినా ఈ రోగం బారిన ఎక్కువ పడుతున్నారట. దీనికి కారణం మెటబాలిక్ అంటే జీవక్రియ దెబ్బతినటం ముఖ్యకారణం.

2000 సంవత్సరం ఆరంభంలో ఈ ఫ్యాటీ లివర్ కేసులు 25 శాతంగ ఉండగా ప్రస్తుతం అవి 38 శాతానికి చేరుకున్నాయి. ఇండియాలో మరీ వేగంగా ఈ సమస్య పెరుగుతోందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా నగరాల్లో ఉండే యువత ఈ రోగం బారిన పడుతున్నట్లు చెబుతున్నారు.

కారణం..:

ఫ్యాటీ లివర్ అంటే ఒకప్పుడు తాగుడు కారణంగానే వచ్చేది అనుకునే వాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. దీనికి కారణం.. లైఫ్ స్టైల్ లో చోటుచేసుకుంటున్న మార్పులు. మోడ్రన్ వర్క్ కల్చర్. ఇప్పుడున్న పరిస్థితులలో డ్యూటీలో ఎక్కువ సేపు కూర్చోవడం, ఎక్కువ సేపు స్క్రీన్ చూడటం, ఫిజికల్ యాక్టివిటీ లేకపోవడం.. మొదలైన వాటి కారణంగా.. బాడీలో ఉండే శక్తినిన ఖర్చు చేయడంలో ఫిలమవుతున్నాం.

పాండెమిక్.. అంటే కోవిడ్ 19 తర్వాత ఈ ధోరణి మరీ ఎక్కువైంది. కదలకుండా ఉన్న చోటే ఉండటం.. ఫోన్ లేదా స్క్రీన్ చూస్తూ గడపడం, శారీరక శ్రమ లేకపోవడం.. వర్క్ ఫ్రమ్ హోమ్ కారణంగా బెడ్ మీద నుంచి కదలకుండా పనిచేసుకుపోవడం.. మొదలైన పోకడలు మనిషిని ఎక్కువ రెస్ట్.. తక్కువ వర్క్.. అనే మోడ్ లోకి తీసుకెళ్లాయట. యువతలో ఫ్యాటీ లివర్ కేసులు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి.

**ఫుడ్ హ్యాబిట్స్:**

ఫ్యాటీ లివర్ కు కారణం.. శారీరక శ్రమ లేకపోవడమే కాదు.. ఫుడ్ హ్యాబిట్స్ కూడా. ఎక్కువగా రిఫైండ్ చేసిన ఆహార పదార్థాలు.. ముఖ్యంగా రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు, మితిమీరి చక్కెర వాడకం, అతిగా ప్రాసెస్ చేసిన ఆహారాలు వీటి కారణంగా మనిషి బ్లడ్ లోఇన్సులిన్ నిరోధక శక్తి తక్కువ ఉండటంతో.. ఫ్యాటీ విలవర్ సమస్య రావడానికి కారణం అవుతున్నాయి. గతంలో సంప్రదాయకంగా సమృద్ధితో కూడిన బ్యాలెన్స్?డ్ ఫుడ్, శారీరక శ్రమ వలన ఇలాంటి సమస్యలు తలెత్తేవి కావు. కానీ ప్రస్తుతం. అధిక కేలరీలు ఉండే ఫ్రక్టోజ్ అధికంగా ఉండే డ్రింక్స్, ప్రాసెస్ చేసిన స్నాక్స్, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**చిన్న వయసులోనే మెటబాలిక్ సింద్రోమ్:**

ఈ రోజుల్లో తక్కువ వయసులోనే మెటబాలిక్ సింద్రోమ్ సమస్య యువతలో పెద్ద సమస్యగా మారుతోంది. ఊబకాయం (అధిక బరువు), నడుము చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, టైప్ 2 మధుమేహం, , డిస్లిపిడెమియా వంటివి గతంతో పోల్చితే ఇప్పుడున్న వారికి పదేళ్లు ముందుగానే వస్తున్నాయి. ఈ సింద్రోమ్ కారణంగా.. అధిక బరువు ఉండే వారితో పాటు.. బక్కపలుచన ఉండే వారు కూడా దీని బారిన పడుతున్నారు.

మెటబాలిక్ సింద్రోమ్ కు కారణం.. నిద్ర ఎక్కువ లేకపోవడం.. అంటే నిద్రకు అంతరాయం కలగటం.. ఒత్తిడి పెరుగుతుండటం. అర్బన్ లైఫ్ లో ఇవి చాలా కామన్ అయిపోయాయి. ఇవి రెండూ ఆధునిక పట్టణ జీవనానికి ముఖ్య లక్షణాలు. ఒక టైమ్ పద్ధతి లేకుండా షిఫ్టుల వారీ ఉద్యోగాలు, ఒత్తిడి కారణంగా హార్మోన్ల ఇంబ్యాలెన్స్ పెరిగి.. ఇన్సులిన్ ను నిరోధించే సామర్థ్యం కోల్పోతుంది. దీంతో ఈ భ్యాటీ లివర్ సమస్యలు అధికమవుతున్నాయి. పరోక్షంగా కాలేయంలో కొవ్వు పేరుకుపోయేలా ప్రోత్సహిస్తాయి.

**ఫ్యాటీ లివర్ ను గుర్తించేది ఎలా..?**

ఫ్యాటీ లివర్ అనేది లక్షణాలు లేని వ్యాధి. చాలా మంది యువ రోగులలో ఎటువంటి లక్షణాలు కనిపించవు. సాధారణ ఆరోగ్య పరీక్షల సమయంలో అనుకోకుండా వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది. చిన్న వయసులోనే వచ్చే ఈవ్యాధి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. యువకులలో ఫ్యాటీ లివర్ వేగంగా ఫైబ్రోసిస్‌గా మారవచ్చని అంటున్నారు. దీంతో లాంగ్ రన్ లో సిర్రోసిస్, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని వివిధ అధ్యయనాల ద్వారా తెలుస్తుంది.

మందు తాగం మాకు ఏంటి సమస్య అనుకుంటే కష్టం. యూత్ లో పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్యను పరిష్కరించాలంటే, వ్యాధి వచ్చిన తర్వాత గాబరా పడేకంటే.. ముందుచూపుతో కూడిన నివారణ మార్గాలు తప్పనిసరి. అవి: శారీరక శ్రమను ప్రోత్సహించడం అంటే ఎక్సర్ సైజ్ లు చేయడం, ప్రాసెస్ ఎక్కువగా ఉండేవి, చక్కెర ఉండే ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తగినంత నిద్ర ఉండేలా చూసుకోవడం, తేడా ఉంటే ముందుగానే పరీక్షలు నిర్వహించడం వంటివి చేయాలి.

# అప్పుల ఊబిలో అమెరికన్లు: వామ్మో కట్టాల్సిన క్రెడిట్ కార్డ్ బిల్స్ రూ.123 లక్షల కోట్లా!



అమెరికన్లు ప్రస్తుతం కనీవినీ ఎరుగని రీతిలో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అమెరికాలో మొత్తం క్రెడిట్ కార్డ్ అప్పులు ఏకంగా 1.3 ట్రిలియన్ డాలర్లు అంటే మన భారతీయ కరెన్సీలో123 లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని తాజా లెక్కల ప్రకారం తేలింది. ఈ భారీ మొత్తం వింటేనే సామాన్యుడికి గుండె ఆగినంత పని అవుతోంది. నిత్యావసరాల ధరలు పెరగడం, మితిమీరిన ఖర్చుల వల్ల బ్యాలెన్స్‌లు పేరుకుపోతున్నట్లు వెల్లడైంది అమెరికాలో. అమెరికన్ల క్రెడిట్ కార్డ్ అప్పులపై వాలెట్ హబ్ నిర్వహించిన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి. ప్రతి 5 మంది అమెరికన్లలో ఇద్దరు ఈ ఏడాది చివరి నాటికి తమ అప్పులు మరింత పెరుగుతాయని భావిస్తున్నారని తేలింది. మరీ దారుణమైన విషయం ఏంటంటే.. దాదాపు 42 శాతం మంది అమెరికన్లు తాము చనిపోయే వరకు ఈ అప్పుల నుంచి బయటపడలేమని, అప్పులతోనే జీవితం ముగిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అప్పులు ఆర్థిక స్వేచ్ఛను హరిస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయని అమెరికన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సంక్షోభం నుంచి

బయటపడటానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. మట్నదటగా విలాసాల కోసం చేసే అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని చెబుతున్నారు. బడ్జెట్ యాప్‌ల సాయంతో ప్రతి రూపాయి లెక్క చూసుకోవాలని వాలెట్ హబ్ ఎడిటర్ జాన్ కియెర్నాన్ సూచించారు. ముఖ్యంగా ఏఐ వంటి ఆన్‌లైన్ టూల్స్ ఇచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, క్రాస్ చెక్ చేసుకోవాలని హెచ్చరించారు. అప్పులను తీర్చే క్రమంలో.. ఏ కార్డుపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందో దానిని ముందుగా క్లియర్ చేయడం వల్ల భారీగా డబ్బు ఆదా అవుతుందని సూచిస్తున్నారు. అలాగే అప్పులు అదుపులోకి వచ్చాక.. క్రెడిట్ కార్డులను ఒక ఉచ్చులా కాకుండా కేవలం అవసరానికి వాడే సాధనంగా మార్చుకోవాలని అమెరికన్లను హెచ్చరిస్తున్నారు.

# అదరగొట్టిన స్విఫ్ట్ హైడ్రోజన్ ఇంజిన్ వేరియంట్.. పెట్రోల్ కార్ కంటే పవర్ ఫుల్



3దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కార్లలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఒకటి. ఇప్పుడు ఇదే కారు సరికొత్త 'హైడ్రోజన్' మోడల్ ఆటోమొబైల్ రంగాన్ని ఆశ్చర్యపరిచింది. రెన్యూవబుల్ ఎనర్జీ వైపు ప్రపంచం అడుగులు వేస్తున్న తరుణంలో.. ఆస్ట్రియన్ పవర్‌ట్రెయిన్ నిపుణులైన 'ూఘూ టెక్నాలజీస్' సుజుకితో కలిసి ఈ స్విఫ్ట్ హైడ్రోజన్ ప్రోటోటైప్‌ను సిద్ధం చేసింది. భవిష్యత్తులో కాలుష్య రహిత ప్రయాణానికి ఇది దోహదపడనుందని ఆటో లవర్స్ అంటున్నారు.

**కొత్త టెక్నాలజీతో స్విఫ్ట్..**

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న హైడ్రోజన్ కార్లు 'ఫ్యూయల్ సెల్' టెక్నాలజీని ఉపయోగిస్తాయి. కానీ ఈ స్విఫ్ట్ ప్రోటోటైప్ ప్రత్యేకమైనది. ఇది హైడ్రోజన్‌తో నడిచే 'ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్'ను కలిగి ఉంది. అంటే మనం వాడే పెట్రోల్ ఇంజిన్ తరహాలోనే ఉంటుంది దీని ఇంజిన్. కానీ ఇంధనం మాత్రం హైడ్రోజన్. ప్యాసింజర్ వాహనాలకు ఫ్యూయల్ సెల్ కంటే ఈ విధానం కొంచెం తక్కువ సమర్థవంతంగా అనిపించినప్పటికీ.. ఆర్థికంగా, ఆచరణాత్మకంగా ఇది ఎంతో మేలైనదని ఆటో నిపుణులు చెబుతున్నారు.

**శక్తివంతమైన ఇంజిన్ పనితీరు..**

ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించినూఘూ టెక్నాలజీస్.. సెకండ్ జనరేషన్ స్విఫ్ట్ బాడీని ఉపయోగించి రూపొందించబడింది. ఇందులో 1.4 లీటర్ల డైరెక్ట్ ఇంజెక్షన్ హైడ్రోజన్ ఇంజిన్‌ను అమర్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఇది సాధారణ పెట్రోల్ ఇంజిన్ కంటే ఎక్కువ శక్తిని ఇస్తుంది. ఈ ఇంజిన్ 134 ష్త్రజూ పవర్, 220 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సాధారణ మోడల్‌తో పోలిస్తే ఇందులో 13 ష్త్రజూ పవర్, 20 చీఎ టార్క్ అదనంగా పెరగడం విశేషం. పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా.. పెర్ఫార్మెన్స్ విషయంలో కూడా ఈ కారు తగ్గేదేలే అంటోంది.

**నితిన్ గడ్కరీ విజన్..**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఎప్పటి నుంచో భారతదేశంలో హైడ్రోజన్ వాహనాల అవసరం గురించి నొక్కి చెబుతున్నారు. ఇథనాల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు హైడ్రోజన్ కూడా భారత రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. గడ్కరీ స్వయంగా టయోటా మిరాయ్ అనే హైడ్రోజన్ కారును వాడుతూ ఈ టెక్నాలజీపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఒకవేళ మారుతి సుజుకి గనుక ఈ స్విఫ్ట్ హైడ్రోజన్ ప్రాజెక్టును భారీ స్థాయిలో ఉత్పత్తి దశకు తీసుకువెళితే.. ఇండియా క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకోవడం మరింత సులభమవుతుంది.

భారతదేశంలో స్విఫ్ట్ కారుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఇష్టపడే ఈ కారు హైడ్రోజన్ వేరియంట్‌లో అందుబాటులోకి వస్తే.. దేశవ్యాప్తంగా హైడ్రోజన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం అవుతుంది. అయితే ప్రస్తుతం ఇది కేవలం ఒక ప్రొటోటైప్ మాత్రమే. అంటే త్వరలోనే మార్కెట్లోకి వస్తుందని చెప్పలేము కానీ.. భవిష్యత్తులో మన రోడ్లపై హైడ్రోజన్ స్విఫ్ట్ పరుగులు తీయడం ఖాయంగా కనిపిస్తోంది.

# షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేసే నేరేడు గింజల పొడి..



మధుమేహం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యల్లో ఒకటిగా మారింది. రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటం వల్ల గుండె, కిడ్నీలు, కళ్ళు, నరాలు వంటి శరీర భాగాలపై దీర్ఘకాలిక ప్రభావం పడుతుంది. అందుకే డయాబెటిస్ నియంత్రణలో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సహజసిద్ధమైన పదార్థాలు కూడా రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు తోడ్పడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి వాటిలో నేరేడు గింజల పొడి (జామున్ సీడ్ పౌడర్) ఒకటి. నేరేడు గింజల పొడిలో జాంబోలిన్, జాంబోసిన్ అనే క్రియాశీల పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరంలో పిండి పదార్థాలు గ్లూకోజ్‌గా మారే వేగాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో భోజనం తర్వాత ఒక్కసారిగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

**గ్లూకోజ్ సమర్థవంతంగా వినియోగం..**

అలాగే నేరేడు గింజల్లో ఉండే బయోయాక్టివ్ ఆల్కలాయిడ్లు, ఫ్లేవనాయిడ్లు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల శరీర కణాలు గ్లూకోజ్‌ను సమర్థంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే బీటా కణాలను రక్షించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. నేరేడు గింజల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థలో చక్కెర శోషణ నెమ్మదిగా జరుగుతుంది. దీంతో ఉపవాస సమయంలోనూ, భోజనం అనంతరం రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు మేలు చేసే అవకాశం ఉందని నిపుణులు వివరిస్తున్నారు.

**ఇలా తీసుకోవాలి..**

ఇక నేరేడు గింజల పొడిని వాడే విధానం కూడా చాలా ముఖ్యం. మొదట్లో రోజుకు అర టీస్పూన్ లేదా ఒక టీస్పూన్ పరిమాణంలో గోరువెచ్చని నీటిలో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవచ్చు. అలాగే భోజనానికి అరగంట ముందు కొద్దిపాటి పొడిని నీటితో తీసుకుంటే భోజనం తర్వాత చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా సహాయపడతాయని సూచిస్తున్నారు. ఈ పొడిని సలాడ్లు, పెరుగు, స్మూతీలు లేదా ఓట్స్‌లో కలిపి కూడా తీసుకోవచ్చు. అయితే దీని ప్రయోజనాలు కనిపించాలంటే నిరంతరం పరిమిత మోతాదులో తీసుకోవడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**పొడి తయారీ ఇలా..**

ఇంట్లోనే నేరేడు గింజల పొడిని తయారు చేసుకోవచ్చు. ముందుగా గింజలను శుభ్రంగా కడిగి, 3 నుంచి 7 రోజుల పాటు ఎండలో బాగా ఆరబెట్టాలి. తరువాత పైపొర తీసి లోపలి గింజను పొడిగా చేసుకుని గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవాలి. అయితే నేరేడు గింజల పొడి మధుమేహ నియంత్రణకు సహాయకరంగా ఉంటుందని చెప్పినా, ఇది మందులకు ప్రత్యామ్నాయం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే డయాబెటిస్ మందులు వాడుతున్నవారు తప్పనిసరిగా వైద్యుల సలహాతోనే దీనిని ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

# డీహైడ్రేషన్ బారిన పడితే కేవలం నీళ్లను తాగితే సరిపోదు.. ఇవి కూడా అవసరమే..



సాధారణంగా చాలా మంది ఎదుర్కొనే అనారోగ్య సమస్యల్లో డీహైడ్రేషన్ (శరీరంలో నీటి లోపం) కూడా ఒకటి. ఇది కేవలం ఎండాకాలం లేదా కఠినమైన వ్యాయామం చేసే వాళ్లకే వచ్చే సమస్య కాదు. రోజువారీ జీవితంలో చిన్నచిన్న అలవాట్ల వల్ల చాలా మంది తెలియకుండానే దీర్ఘకాలిక డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, గృహిణులు, విద్యార్థులు, వృద్ధులు వంటి వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. నీరు తాగడం మర్చిపోవడం, టీ-కాఫీలపై ఎక్కువగా ఆధారపడడం, దాహం వేయకపోతే నీరు అవసరం లేదనుకోవడం వంటి అలవాట్లు శరీరంపై నెమ్మదిగా ప్రభావం చూపిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నిపుణుల ప్రకారం దాహం వేయడం అనేది శరీరంలో నీటి లోపానికి ముందస్తు సంకేతం కాదు. దాహం అనిపించే సమయానికి శరీరం అప్పటికే స్వల్ప స్థాయిలో డీహైడ్రేషన్‌కు గురై ఉంటుందని వారు చెబుతున్నారు.

**లక్షణాలు ఇవే..**

ముఖ్యంగా వృద్ధుల్లో దాహం గుర్తించే శక్తి తగ్గిపోవడంతో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారుతోంది. రోజంతా ఏసీ గదుల్లో కూర్చుని పని చేసే వారికీ కూడా శరీరం శ్వాస, చెమట, మూత్రం ద్వారా నిరంతరం ద్రవాలను కోల్పోతూనే ఉంటుంది. డీహైడ్రేషన్ వల్ల శరీరంపై అనేక రకాల ప్రభావాలు కనిపిస్తాయి. సరిపడా నిద్రపోయినా అలసటగా అనిపించడం, ఏకాగ్రత తగ్గడం, జ్ఞాపకశక్తి మందగించడం, తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే కండరాల పట్టుకుపోవడం, జీర్ణక్రియ మందగించడం, మలబద్ధకం, చర్మం పొడిబారడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొందరిలో చిరాకు, ఆందోళన వంటి మానసిక మార్పులు కూడా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మధుమేహంతో బాధపడేవారిలో డీహైడ్రేషన్ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు మూత్రం ఎక్కువగా వస్తుంది. దీంతో శరీరం మరింత నీటిని కోల్పోతుంది. డీహైడ్రేషన్ పెరిగితే రక్తంలో గ్లూకోజ్ మరింత సాంద్రత చెందుతుంది. ఇలా ఇది ఒక ప్రమాదకర చక్రంలా మారుతుంది.

**ఎలక్ట్రోలైట్స్ కూడా అవసరమే..**

వృద్ధుల్లో అయితే మూత్రపిండాల పనితీరు తగ్గిపోవడం వల్ల యూరినరీ ఇన్ఫెక్షన్లు, తక్కువ రక్తపోటు, తూలి పడిపోవడం వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది. అయితే ఎక్కువ నీరు తాగితే సరిపోతుందనే భావన పూర్తిగా సరైనది కాదని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి నీటితోపాటు ఎలక్ట్రోలైట్స్ కూడా అవసరం. సోడియం, పొటాషియం, మెగ్నీషియం, క్లోరైడ్ వంటి ఖనిజాలనే ఎలక్ట్రోలైట్స్ అంటారు. ఇవి శరీర కణాల్లో నీటి సమతుల్యతను కాపాడటంలో, నరాల పనితీరులో, కండరాల కదలికల్లో కీలక పాత్ర పోషిస్తాయి. చెమట ద్వారా శరీరం నీటితో పాటు ఈ ఖనిజాలను కూడా కోల్పోతుంది. కేవలం నీరు తాగడం వల్ల ద్రవాలు చేరినా, ఎలక్ట్రోలైట్ సమతుల్యత మాత్రం పునరుద్ధరించబడదు.

**సంప్రదాయ పానీయాలను తాగాలి..**

సంప్రదాయ పానీయాలు అయిన నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి వాటిలో సహజంగానే కొన్ని ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే ప్రతి సందర్భంలో ఇవి సరిపోవని వైద్యులు సూచిస్తున్నారు. అవసరమైనప్పుడు సరైన ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ ఎంపికలో కూడా జాగ్రత్త అవసరం. అధిక చక్కెర కలిగిన పానీయాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచి సమస్యలను మరింత పెంచుతాయి. కాబట్టి తక్కువ చక్కెరతో, సరిపడా సోడియం, పొటాషియం కలిగిన పానీయాలను మాత్రమే ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు వైద్యుల సలహాతోనే ఇలాంటి డ్రింక్స్ తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో హైడ్రేషన్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం అలసటగా అనిపించడం, తరచూ తలనొప్పి రావడం, మెదడు చురుకుదనం తగ్గిపోవడం వంటి సమస్యలు ఉంటే ముందుగా శరీరంలో నీటి లోపం ఉందేమో పరిశీలించుకోవాలి. సరైన సమయంలో తగినంత నీరు, అవసరమైన ఎలక్ట్రోలైట్స్ తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను సులభంగా నివారించవచ్చని పేర్కొంటున్నారు.

**వేసవి కాలంలో సహజంగానే చాలా మంది పండ్లను ఎక్కువగా తింటారు..**

వేసవి కాలం వచ్చిందంటే చాలామంది భోజనం కంటే పుచ్చకాయ, తర్బూజ, నారింజ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లపైనే ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. ఎండలు పెరిగే కొద్దీ శరీరం సహజంగానే చల్లదనాన్ని, తేమను అందించే ఆహారాలవైపు మొగ్గుచూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కేవలం రుచికి సంబంధించిన విషయమే కాకుండా, శరీరం తన అవసరాలకు అనుగుణంగా స్పందించే సహజ ప్రక్రియ అని వివరిస్తున్నారు. వేసవిలో చెమట ద్వారా శరీరం ఎక్కువ ద్రవాలను కోల్పోతుంది. దీంతో శరీరానికి నీటి అవసరం పెరుగుతుంది. ఈ సమయంలో పుచ్చకాయ, దోసకాయ, తర్బూజ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లు శరీరానికి తేమను అందించడమే కాకుండా తక్షణ శక్తిని కూడా ఇస్తాయి. అందుకే భారమైన, పొడి ఆహారాల కంటే ఈ పండ్లే ఎక్కువగా తినాలనిపిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

**నీటి శాతం ఉన్న పండ్లను తినాలి..**

పోషకాహార నిపుణుల ప్రకారం దాహం, ఆకలి సంకేతాలను మెదడు దగ్గరగా నియంత్రిస్తుంది. చాలాసార్లు శరీరానికి నీరు అవసరమైనప్పుడు కూడా ఆకలిగా అనిపిస్తుంది. అలాంటి సమయంలో నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తీసుకోవడం ద్వారా దాహం, తేలికపాటి ఆకలి రెండూ తీరుతాయి. అలాగే చల్లగా, రసంతో నిండిన ఆహారాలు వేసవిలో శరీరానికి మరింత సౌకర్యంగా అనిపిస్తాయి. పుచ్చకాయ వంటి పండ్లను తినేటప్పుడు నీరు తాగినట్లే చల్లదనాన్ని కలిగిస్తాయి. అందుకే వేడిగా ఉండే, నూనె ఎక్కువగా ఉన్న ఆహారాల కంటే ఇవే ఎక్కువ ఆకర్షణీయంగా అనిపిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**తేలికపాటి ఆహారాలపై పెరిగే ఆసక్తి..**

ఎండాకాలంలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా ఉండేందుకు శరీరం సహజంగానే జీర్ణక్రియను తక్కువ చేయడానికి ప్రయత్నిస్తుంది. భారమైన భోజనం జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. దీంతో శరీరంలో వేడి కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే వేసవిలో చాలామందికి ఆకలి తగ్గి తేలికపాటి ఆహారాలపై ఆసక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. నీటి శాతం అధికంగా ఉండే పండ్లలో సహజ చక్కెరలు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అదే సమయంలో కడుపు భారంగా అనిపించకుండా తాజాగా ఉంచుతాయి. అందువల్ల వేసవిలో పండ్లు తినాలనిపించడం శరీరం ఇచ్చే సహజ సంకేతమని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే కేవలం పండ్లపైనే ఆధారపడకుండా, తేలికపాటి పోషకాహారంతో కూడిన భోజనాన్ని కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే శరీరానికి తగిన తేమతో పాటు అవసరమైన పోషకాలు కూడా అందుతాయని చెబుతున్నారు.



# గంటకు 154 కి.మీ వేగం... ఐపీఎల్‌ను షేక్ చేస్తున్న యువ పేసర్ ఇతడే!

**ఐపీఎల్ 2026లో సంచలనంగా మారిన గుజరాత్ పేసర్ అశోక్ శర్మ**

**గంటకు 150 కి.మీ పైగా వేగంతో నిలకడగా బౌలింగ్**

**రాజస్థాన్‌పై 154.2 కి.మీ వేగంతో ఈ సీజన్‌లో ఫాస్టెస్ట్ బాల్ నమోదు**

**బ్రెట్ లీ, డేల్ స్టెయిన్‌ల నుంచి స్ఫూర్తి పొందినట్లు వెల్లడి**

**కోచ్ ఆశిష్ నెహ్రా మార్గదర్శకత్వంలో రాటుదేలుతున్న యువ బౌలర్**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ మరో భారత యువ పేస్ బౌలర్‌ను వెలుగులోకి తెచ్చింది. గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న 23 ఏళ్ల అశోక్ శర్మ, తన అసాధారణ వేగంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. నిలకడగా గంటకు 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు సంధిస్తూ, ఈ టోర్నమెంట్‌లో సరికొత్త సంచలనంగా మారాడు. అతని బౌలింగ్‌లో కేవలం వేగమే కాదు, ప్రత్యర్థి బ్యాటర్లను భయపెట్టే నిర్భయమైన తత్వం కూడా కనిపిస్తోంది.

ఇటీవల రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అశోక్ శర్మ తన సత్తా ఏంటో పూర్తిస్థాయిలో చూపించాడు. ఆ జట్టు బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు సంధించిన ఓ బంతి ఏకంగా 154.2 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఇది ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదైన అత్యంత వేగవంతమైన బంతి మాత్రమే కాదు, ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన బంతుల్లో ఒకటిగా నిలిచింది. ఈ ప్రదర్శనతో అతను ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడు.

**చిన్ననాటి కల నిజమైంది**

చిన్నప్పుడు ఆస్ట్రేలియా దిగ్గజం బ్రెట్ లీ, దక్షిణాఫ్రికా స్టార్ డేల్ స్టెయిన్‌ల బౌలింగ్‌ను చూసి తాను కూడా వారిలాగే 150 కి.మీ. వేగంతో బంతులు వేయాలని కలలు కన్నట్లు అశోక్ శర్మ తెలిపాడు. "ఒక ఫాస్ట్ బౌలర్ కెరీర్‌లో 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం చాలా పెద్ద విషయం. ఆ మార్క్‌ను అందుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇప్పుడు ఆ అనుభూతిని నేను పొందుతున్నాను. నా చిన్ననాటి కల నెరవేరింది. అయితే, నా వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టును గెలిపించడమే ప్రస్తుతం నా ముందున్న లక్ష్యం" అని అశోక్ వివరించాడు.

**నెహ్రా మార్గదర్శకత్వం**

తన ప్రదర్శన వెనుక గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పాత్ర ఎంతో ఉందని అశోక్ శర్మ కృతజ్ఞతగా చెప్పాడు. నెహ్రా మార్గదర్శకత్వంలో తన బౌలింగ్‌లో క్రమశిక్షణ, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకునే నైపుణ్యం మెరుగుపడిందని తెలిపాడు. "ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ముందుగా టెస్ట్ మ్యాచ్ లెంగ్త్‌పై పట్టు సాధించాలని, ఆ లెంగ్త్‌లో ఆరు బంతుల్నీ ఒకేచోట వేసే నియంత్రణ వచ్చాకే యార్కర్లు, స్లోవర్ బంతుల వంటి ఇతర అస్త్రాలను ప్రాక్టీస్ చేయాలని నెహ్రా చెప్పిన సూచన నాకెంతో ఉపయోగపడింది" అని అశోక్ వెల్లడించాడు.

**కఠినమైన ప్రయాణం... దక్కిన గుర్తింపు**

రాజస్థాన్‌కు చెందిన అశోక్ శర్మను ఐపీఎల్ 2026 వేలంలో గుజరాత్ టైటాన్స్ రూ. 90 లక్షలకు కొనుగోలు చేసింది. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లలో సభ్యుడిగా ఉన్నప్పటికీ, ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. అయితే, పట్టువదలకుండా దేశవాళీ క్రికెట్‌లో రాణించి, 2025-26 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 22 వికెట్లతో సత్తా చాటాడు. ఈ ప్రదర్శనే అతనికి ఐపీఎల్‌లో అసలైన అవకాశం కల్పించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడి 6 వికెట్లు పడగొట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్‌పై 32 పరుగులకు 2 వికెట్లు తీయడం అతని అత్యుత్తమ ప్రదర్శన. అపారమైన వేగం, సరైన మార్గదర్శకత్వం తోడవడంతో అశోక్ శర్మ భారత క్రికెట్ భవిష్యత్ ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు.

# ప్లే ఆఫ్ క్లాష్.. గెలిచేదెవరు..?

## పింక్ ప్రామిస్ మ్యాచ్‌లో రాజస్థాన్ కొట్టే సిక్సులెన్ని..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 లో భాగంగా మే 09 (శనివారం) రాజస్థాన్ వర్సెస్ గుజరాత్ మ్యాచ్ రసవత్తరంగా ఉండనుంది. వరుసగామూడు గెలుపులతో కాన్ఫిడెన్స్ తో దండయాత్రకు బయల్దేరింది గుజరాత్ టీమ్. అదే క్రమంలో గత ఓటములనుంచి కోలుకుని.. టాప్ 4 స్థానాన్ని పదిలం చేసుకునేందుకు సిద్ధమైంది గుజరాత్. దీంతో రెండు టీమ్స్ మధ్య వార్ గట్టిగానే నడిచేలా ఉంది. మరో విషయం ఏంటంటే.. రాజస్థాన్ రాయల్స్ కు ఇది పింక్ ప్రామిస్ మ్యాచ్. అంటే పూర్తి పింక్ కలర్ జెర్సీలతో సందడి చేయనున్నారు. ఈ థీమ్ ఉద్దేశం ఏంటంటే.. ఎన్ని సిక్సులు కొడితే అన్ని.. ఆరు రెట్లు ఇండ్లకు సోలార్ లైటింగ్ సదుపాయం కల్పించడం. అంటే ఒక్క సిక్సుకు ఆరు ఇండ్లకు సోలర్ పవర్ సౌకర్యం కల్పించనున్నారు. దీంతో రాత్రికి కొట్టే సిక్సులపై కౌంటింగ్ మామూలుగా ఉండదు.పింక్ ప్రామిస్ మ్యాచ్ ఇది మూడో ఏడు. 2026లో 260 ఇళ్లు సోలార్ తో వెలిగాయి. 2025లో సాంబార్ ప్రాంతంలోని 520 ఇండ్లకు సౌర విద్యుత్ వెలుగులు అందించారు. ఈ ఏడు అంతకు మించిన సిక్సులు పడతాయని ఊహిస్తున్నారు ఫ్యాన్స్.రాజస్థాన్ లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ ను దెబ్బకొట్టి తమ టాప్-ఫోర్ స్థానాన్ని కాపాడుకోవాలని రాజస్థాన్ రాయల్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ 52వ మ్యాచ్‌కు ఇరు జట్లు 12 పాయింట్లతో సమంగా ఉన్నాయి. దీంతో ప్లేఆఫ్ అర్హత కోసం ఈ పోరు రసవత్తరంగా ఉండనుంది. రాజస్థాన్ ఇటీవల ఢిల్లీ చేతిలో ఓటమి చవిచూడగా, గుజరాత్.. వరుసగా మూడు మ్యాచ్‌ల విజయ పరంపరతో జైపూర్‌కు వస్తోంది. లాస్ట్ మ్యాచ్‌లో 90 రన్స్ తో వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ రియాన్ పరాగ్ ఫామ్ లోకి రావటం ఆర్ఆర్ కు కలిసొచ్చే అంశం. జాసన్ హోల్డర్ నేతృత్వంలోని గుజరాత్ బౌలింగ్ .. మహమ్మద్ సిరాజ్ స్పీడ్ ముందు పరాగ్ నాయకత్వానికి గట్టి పరీక్ష ఎదురుకానుంది. పవర్‌ప్లే ఓవర్లలో వేగంగా పరుగులు పిండుకోవడానికి రాయల్స్ తమ యువ ఓపెనింగ్ జోడి యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీలపై ఎక్కువగా ఆధారపడనుంది.

## ఏఎఫ్‌సీ అండర్--17 విమెన్స్ ఆసియా కప్.. చరిత్ర సృష్టించిన ఇండియా ఫుట్ బాల్ జటు



**హైదరాబాద్ పెన్ పవర్:** సుజౌ (చైనా): ఏఎఫ్‌సీ అండర్--17 విమెన్స్ ఆసియా కప్‌లో ఇండియా ఫుట్‌బాల్ జట్టు చరిత్ర సృష్టించింది. గ్రూప్--బిలో భాగంగా శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇండియా 4--0తో లెబనాన్‌పై గెలిచింది. ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. గ్రూప్--సిలో ఫిలిప్పీన్స్, చైనీస్‌తైపీ మధ్య జరిగిన మ్యాచ్ ఫలితం ఇండియాకు అనుకూలంగా రావడంతో నాకౌట్ బెర్త్ ఖాయమైంది. ఈ మ్యాచ్‌లో ఫిలిప్పీన్స్, చైనీస్‌తైపీలో ఏదో ఓ జట్టు ముందుకెళ్లాలంటే కనీసం 12 గోల్స్ చేయాల్సి ఉంది. కానీ రెండు జట్లూ టార్గెట్‌ను చేరుకోలేకపోయాయి.2005 తర్వాత ఈ టోర్నీలో ఇండియాకు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఇక లెబనాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా తరఫున ప్రీతిక బర్మన్ (7, 85వ ని), అల్వా దేవి సెంజమ్ (36వ ని), జోయా (72వ ని) గోల్స్ చేశారు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఇండియన్ స్ట్రయికర్లు లెబనాన్‌కు పుంజుకునే అవకాశం ఇవ్వలేదు. ఏడో నిమిషంలోనే ప్రీతిక కొట్టిన లెఫ్ట్ ఫుట్ కిక్ గోల్‌తో ఇండియా ఆధిక్యంలోకి వచ్చేసింది. తొలి హాఫ్‌లో 2--0 లీడ్‌లో నిలిచిన ఇండియా రెండో అర్ధభాగంలో మరో రెండు గోల్స్ చేసింది. ఈ టోర్నీలో ఇండియా సెమీస్‌కు చేరుకుంటుంటే 2026 ఫిఫా అండర్--17 వరల్డ్ కప్‌కు డైరెక్ట్‌గా అర్హత సాధిస్తుంది.

# రెడ్ బికినీలో బొమ్ డిగి డిగి బ్యూటీ హొయలు

**సీరత్ కపూర్ సిల్క్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది**





నేటి తరంలో అత్యంత వేగంగా గుర్తింపు తెచ్చుకున్న ముంబై భామల్లో సాక్షి మాలిక్ ఒకరు. కెరీర్‌ను ఒక మోడల్‌గా ప్రారంభించి.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా అనతి కాలంలోనే విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ముఖ్యంగా బాలీవుడ్ చిత్రం -సోను కే టిటు కి స్వీటీ-లోని -బొమ్ డిగి డిగి- పాటలో కేవలం కొన్ని సెకన్ల పాటు కనిపించినా...తన అందం ఎనర్జీతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ ఒక్క పాటతో సాక్షి ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. ఢిల్లీకి చెందిన ఈ భామ వృత్తిరీత్యా ఇంజనీరింగ్ చదివినా గ్లామర్ రంగంపై ఉన్న మక్కువతో ముంబైకి చేరుకుని తన కలలను సాకారం చేసుకుంటోంది.

తాజాగా సాక్షి మాలిక్ షేర్ చేసిన రెడ్ హాలిట్ ఫోటోషూట్ నెట్టింట మంటలు రేపుతోంది. మునుపెన్నడూ లేనంత గ్లామరస్‌గా ఈ భామ ఒక ఎర్రటి డ్రెస్ లో మెరిసిపోయింది. ఈ రెడ్ హాట్ ఫ్రాకులో సాక్షి ఒలికించిన హొయలు యువత మతులు చెడగొడుతున్నాయి. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులకు టచ్‌లో ఉండే ఈ బ్యూటీ ఈ లేటెస్ట్ గ్లామర్ పిక్స్‌తో ఇంటర్నెట్‌లో మరోసారి వైరల్ అయ్యింది. సాక్షి ఫిట్‌నెస్.. స్టైలిష్ లుక్‌ను చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

అయితే సాక్షి మాలిక్ నటనా కెరీర్ ఆశించిన స్థాయిలో పుంజుకోకపోవడం వెనుక కొన్ని ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా సౌత్ సినిమాల్లో మాలిక్ కు చేదు అనుభవం ఎదురైంది. టాలీవుడ్‌లో నాని నటించిన ఎ చిత్రం విడుదలైప్పుడు.. సాక్షికి తెలియకుండానే తన ఫోటోను సినిమాలో అభ్యంతరకర రీతిలో వాడటం పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై చట్టపరమైన పోరాటం చేసి గెలిచినా ఆ అనూహ్య పరిస్థితుల వల్ల సాక్షి టాలీవుడ్ ప్రాజెక్టులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. సరైన కథలు తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల కోసం వేచి చూడటం వల్ల సాక్షి సౌత్ కెరీర్ ప్రస్తుతం కొంత నెమ్మదిగా సాగుతోంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ విషయానికి వస్తే... సాక్షి మాలిక్ వెబ్ సిరీస్‌లపై కూడా దృష్టి పెడుతోంది. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ మ్యూజిక్ ఆల్బమ్స్.. యాడ్ ఫిలిమ్స్‌లో మెరిసిన ఈ భామ తదుపరి ఏవైనా భారీ వెబ్ సిరీస్‌లలో నటించబోతోందా అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం తన నటనలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుంటూ ఓటిటి వేదికలపైకి రావడానికి ఆసక్తి చూపుతోంది. గ్లామర్ ఇమేజ్ నుండి బయటకు వచ్చి నటిగా నిరూపించుకునే అవకాశం ఉన్న సిరీస్‌ల కోసం సాక్షి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాక్షి మాలిక్ 2026 కెరీర్ ప్లాన్స్ గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. 2026లో కొన్ని కొత్త సినిమాల ఆడిషన్లలో పాల్గొంటోంది. పెద్ద బ్యానర్లలో అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కేవలం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గానే కాకుండా... వెండితెరపై ఒక పూర్తిస్థాయి నటిగా తనదైన ముద్ర వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2026లో సాక్షికి సంబంధించి కొన్ని క్రేజీ ప్రాజెక్టుల వివరాలు అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ లోపు తన గ్లామర్ ఫోటోషూట్లతో ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది ఈ బొమ్ డిగి డిగి బ్యూటీ.



**సాక్షి మాలిక్ అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో తలదాచుకుంది**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965